మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 12-11-2025 | సంపుటి : 14 | సంచిక :156 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 12-11-2025 | Volume :14 | Issue:156 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## అందెశ్రీ పాడె మోసి...

### అంత్యక్రియల్లో పాల్గొన్న సీఎం



హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్) : హైదరాబాద్, నవంబర్ 11: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ పార్థివ దేహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈరోజు (మంగళవారం) ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఆయన సతీమణిని ఓదార్చా రు. అందెశ్రీ పాడెను సీఎం రేవంత్ మోశా రు. కాగా.. ఈరోజు ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. మరి కాసేపట్లో అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు జరుగనున్నాయి. అంత్యక్రియలకు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హెచ్ హాజరయ్యారు.కాగా.. ప్రముఖ రచయిత అందెశ్రీ (64) కన్నుమూసిన విషయం తెలిసిందే. నిన్న (సోమవారం) ఉదయం ఇంట్లోనే కుప్పకూలి పడిపోయిన ఆయనను.. కుటుంబసభ్యులు హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలిం చారు. ఉదయం 7:25 గంటలకు అందెశ్రీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అందెశ్రీ మృతి పట్ల రచయితలు, రాజకీయ నేతలు, ప్రముఖులు ఘన నివాళులర్పించారు. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ అధికారు లను ఆదేశించిన విషయం తెలిసిందే.



# జూబ్లీ హిల్స్ ...కాంగ్రెస్ దే...

హైదరాబాద్, నవంబర్ 101 (నమస్తే హైదరాబాద్) : జూబ్లీహిల్స్ పోలింగ్ ముగిసింది. పలు సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ ద్వారా విజేత ఎవరు కాబోతున్నారనే అంచనాలను ప్రకటించడానికి సిద్ధమవుతున్నాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఆయా పార్టీల కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపుతాయా..? లేక నిరాశను కలిగిస్తాయా అనేది చూడాలి. తుది విజేతను నిర్ణయించే ఓట్ల లెక్కింపు ఈ నెల 14న జరగనుంది.

తెలంగాణ రాజకీయంపై ప్రభావం చూపనున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. 4.01 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం లభించింది. ఈ ఉప ఎన్నిక ఫలితం రాష్ట్రంలో ఏ పార్టీ బలంగా ఉందో చెప్పబోతుందనే అంచనాలు ఉండడంతో.. ఇప్పుడు అందరి దృష్టి వివిధ సంస్థలు ప్రకటించబోయే ఎగ్జిట్ పోల్స్పై కేంద్రీకృతమై ఉంది.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్) మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నికలో మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ, ప్రధాన పోరు మాత్రం ముగ్గురి మధ్యే నడిచింది. బీఆర్ఎస్ తరఫున దివంగత ఎమ్మెల్యే భార్య మాగంటి సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భారతీయ జనతా పార్టీ (భాజపా) నుంచి లంకల దీపక్‌రెడ్డి తలపడ్డారు. ఈ పోలింగ్ సరళి మూడు ప్రధాన పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. జూబ్లీహిల్స్ చరిత్రను పరిశీలిస్తే.. ఇక్కడ పోలింగ్ శాతం ఎప్పుడూ తక్కువగా ఉంటుంది. గత ఎన్నికల్లో (2023) 47.58% ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఈ ఉప ఎన్నికలో పోలింగ్ సుమారుగా 50 శాతానికి పైగా నమోదు అవ్వనున్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ 47.16 శాతంగా నమోదు కాగా.. ప్రస్తుతం క్యూ లైన్లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. దీంతో ఈ పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది. ఈ పోలింగ్ శాతం ఏ పార్టీకి లాభిస్తుందనే అంశంపై రాజకీయ విశ్లేషకులు దృష్టి పెట్టారు. సాధారణంగా తక్కువ పోలింగ్ పట్టణ ప్రాంతాల్లో అధికార వ్యతిరేక ఓటును ప్రభావితం చేయవచ్చని ఒక వాదన ఉండగా, సంప్రదాయ ఓటు బ్యాంకు బలంగా ఉన్న పార్టీకి మేలు చేస్తుందనే అభిప్రాయం కూడా ఉంది.

| CONGRESS | BRS | BJP | OTHERS |
|---|---|---|---|
| 47.49 | 39.25 | 9.31 | 3.95 |
| (+/-3%) | (+/-3%) | (+/-2%) | (+/-1%) |

### భారీ వర్షాలు, వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు..

# రూ.15 వేల చొప్పున సాయం



హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్) :మొంథా తుపాను కారణంగా ఇటీవల రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన వేలాది కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. వరద నష్టాన్ని అంచనా వేసిన వెంటనే.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, దెబ్బతిన్న ఇళ్లకు తక్షణ సహాయం కింద ప్రభుత్వం ఏకంగా రూ. 12.99 కోట్ల నిధులను విడుదల చేసింది. రెవెన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యంగా.. మొంథా తుపాను ప్రభావంతో ఇళ్లు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్న ప్రతి కుటుంబానికి రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా, నేరుగా బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇది వరద బాధితులకు తాత్కాలికంగా ఉపశమనం కలిగించే గొప్ప ప్రయత్నంగా చెప్పుకోవచ్చు.

గత అక్టోబర్ 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలోని పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి వంటి మొత్తం 16 జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ జిల్లాల్లో పంట నష్టంతో పాటు, ముఖ్యంగా నివాస గృహాలు భారీగా ధ్వంసమయ్యాయి.

ఈ విపత్తు సమయంలో నష్ట తీవ్రతను అంచనా వేయడానికి ఆయా జిల్లాల కలెక్టర్లు రంగంలోకి దిగారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి.. నష్టం జరిగిన

2లో

# ఢిల్లీ పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు..

ఇంటర్నెట్ డెస్క్: ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. పేలుడు పదార్థాలతో నింపిన కారు ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో ఒక్కసారిగా పేలడంతో పలువురు మృత్యువాత పడ్డారు. ఘటన సమయంలో కారు నడిపిన వ్యక్తిని డా. ఉమర్ ఉన్ నబీగా పోలీసులు గుర్తించారు. పేలుడులో అతడి శరీరం కూడా ఛిద్రమైపోయింది. నిందితుడి డీఎన్ఏ శాంపిల్స్‌తో పాటు అతడి కుటుంబసభ్యుల శాంపిల్స్‌ను దర్యాప్తు సంస్థలు సేకరించాయి. డీఎన్ఏ టెస్టు ఫలితాల ఆధారంగా డ్రైవర్ ఎవరనేది పోలీసులు నిర్ధారించనున్నారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం,



డా.ఉమర్ గురించి పలు సంచలన విషయాలు

2లో

## జూబ్లీహిల్స్ బై పోల్..

### బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత అరెస్ట్..




హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ చివరి ఘట్టంలో చోటుచే సుకున్న ఉద్రిక్త పరిస్థితులు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం సృష్టించాయి. పోలింగ్ ప్రశాంతంగా జరిగినప్పటికీ.. చివరి నిమిషంలో బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగడం ఉద్రిక్తతకు దారితీసింది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థి మాగంటి సునీత పోలింగ్ సందర్భంగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి దొంగ ఓట్లు వేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యంగా.. యూసుఫ్‌గూడ, కృష్ణా నగర్ పరిధిలోని పోలింగ్ బూత్‌ల వద్ద ఇతరుల ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలను నకిలీ ఆధార్ కార్డులు, ఫేక్ ఐడీలతో దొంగ ఓట్లు వేయిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. చనిపోయిన వ్యక్తుల పేరు మీద కూడా ఓటేశారని.. దీనిపై ఎన్నికల అధికా రులు, పోలీసులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సునీత మండిపడ్డారు. ఈ ఆరోపణల నేపథ్యంలో.. మాగంటి సునీత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ కార్యకర్త లు యూసుఫ్‌గూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ధర్నాకు దిగడంతో పరిస్థితి అదుపు తప్పింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య తోపులాటలు, తీవ్ర వాగ్వాదం చోటుచేసు కున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిలువరించడానికి పోలీసు లు భారీగా మోహరించారు. నిబంధ నలకు విరుద్ధంగా ఆందోళన చేస్తున్న మాగంటి సునీత, కౌశిక్ రెడ్డిలను పోలీసు లు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టుతో బీఆర్ఎస్ శ్రేణులు అధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా, ప్రధాన పోటీ మాత్రం మాగంటి సునీత (బీఆర్ఎస్), నవీన్ యాదవ్ (కాంగ్రెస్), లంకల దీపక్‌రెడ్డి (భాజపా) ముగ్గురి మధ్యే నెలకొంది.

## ప్రాజెక్టు తలమీద ఉన్నా..

### కొన్ని మండలాలకు నీళ్లు అందట్లేదు: కవిత

నల్గొండ, నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్) : నాగార్జున సాగర్ ప్రాజెక్టు తల మీద ఉన్నా నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాలకు ఇప్పటికీ నీరు అందడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని నక్కలగండి ప్రాజెక్టు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. కేసీఆర్ గత ఉప ఎన్నికల ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులు ప్రారంభించినా అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఏడాదిలో పూర్తి చేస్తామని లేకుంటే రాజీనామా చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను పూర్తి చేయకపోవడం దారుణమని చెప్పారు.పత్తి రైతులు గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకున్నారని.. పత్తి రైతుల కోసం సీసీఐ నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్న పత్తి రైతుల కష్టాలు జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి పక్ష పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మునిగిపోయారు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదని దుయ్యబట్టారు.'ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని

2లో



## భారీ వర్షాలు, వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు.. రూ.15 వేల చొప్పున సాయం

ఇళ్ల సంఖ్యను లెక్కించి, ప్రభుత్వాన్ని అప్రమత్తం చేశారు. కలెక్టర్లు సమర్పించిన నివేదికల ప్రకారం.. మొత్తం 8,662 ఇళ్లు దెబ్బతిన్నట్లు తేలింది. ఈ దెబ్బతిన్న ఇళ్ల పునరుద్ధరణ, మరమ్మతుల కోసం రూ.15,000 సాయం ఎంతగానో ఉపయోగపడనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ తక్షణ చర్య.. విపత్తు వేళ బాధితుల పట్ల తన బాధ్యతను చాటుకుంది. త్వరలోనే నష్టపోయిన రైతుల పంటల లెక్కలు కూడా తేల్చి.. వారికి కూడా ప్రత్యేక సహాయం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఆర్థిక సహాయం ప్రజలకు తక్షణ ఉపశమనాన్ని ఇవ్వడంతో పాటు.. ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మించుకోవడానికి కొంత బలాన్ని ఇస్తుందని చెప్పవచ్చు.

## ఢిల్లీ పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు.. గతంలో ఓసారి జాబ్ పోగొట్టుకుని..

ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. డాక్టర్ వృత్తిలో ఉంటూ ప్రాణాలు కాపాడాల్సిన వ్యక్తి ఇంతటి ఘాతుకానికి దిగడంపై యావత్ దేశం షాకయిపోయింది. అయితే, గతంలో ఓ పేషెంట్ మృతికి కారణమైనందుకు డా.నబీ ఉద్యోగం పోగొట్టుకున్నట్టు కూడా తాజాగా వెలుగులోకి వచ్చింది. నబీ అప్పట్లో అనంత్‌నాగ్ జిల్లాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసేవాడు. 2023లో సీనియర్ రెసిడెంట్‌గా పనిచేసిన సమయంలో పేషెంట్లు అతడిపై ఫిర్యాదులు చేసేవారు. అమర్యాదగా వ్యవహరించేవాడని, గొడవలు పడేవాడని ఫిర్యాదులు వెల్లువెత్తాయి.ఓసారి విషమపరిస్థితిలో ఉన్న ఓ పేషెంట్ బాధ్యతను డా.నబీకి అప్పగించారు. కానీ అతడు అకస్మాత్తుగా ఎక్కడికో వెళ్లిపోయాడు. ఆ సమయంలో పేషెంట్ పరిస్థితి విషమించింది. ఇతర డాక్టర్లు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో అతడు మరణించాడు. ఈ నేపథ్యంలో సీనియర్ డాక్టర్ల నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ.. ఈ ఘటనకు డా.ఉమర్ కారణమని నిర్ధారించింది. దీంతో, అతడు జాబ్ కోల్పోవాల్సి వచ్చింది. ఆ తరువాతే అతడు ఫరీదాబాద్‌లోని అల్ ఫలా స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో చేరినట్టు తెలిసింది.

## ప్రాజెక్టు తలమీద ఉన్నా.. కొన్ని మండలాలకు నీళ్లు అందట్లేదు: కవిత

నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి 8 మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మొథ్యా తాండా ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎస్ఎల్ బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి' అని కవిత డిమాండ్ చేశారు.

## ఎస్సారెస్పీ కాలువకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడము పై హర్షం.



**తిరుమలగిరి. నవంబర్ 11 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి.** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ (స్టేజ్ -2) కు మాజీ మంత్రి స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం ఎంతో మంచి నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డీ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం తో పాటు జిల్లాలో లో చాలా ప్రాంతాలు కరువు కాటాకాలతో ప్రజలు ఇబ్బందులు పడేవారాని, వర్షాలు వస్తేనే త్రాగు నీరు, సాగు నీరు అందెదని, రైతులు మొత్తం వర్షదారం మీదనే ఆధారపడి పంటలు వేసుకునే వారాని తెలిపారు. ఈ ప్రాంతాము మొత్తం కరువు, కాటకాలతో అల్లాడుతుంటే ఈ ప్రాంత ప్రజల పక్షాన గోదావరి జలాల కోసం అప్పటి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చాడాన్నారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో శిలాఫలకం వేసి నిధులు మంజూరు చేయకుంటే శిలాఫలకం వద్ద రక్త తర్పణం చేయడం తో పాటు, శిలాఫలకం వద్ద మొక్కలు నాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఘనత దామోదర్ రెడ్డి దే అన్నారు.2004 కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన జలయజ్ఞంలో భాగంగా నిధులు కేటాయింపజేసి ఎస్సారెస్పీ కాలవలను తవ్వించిన ఘనత దామన్నదే అని కొనియాడారు.కాలువలు తవ్వించడమే కాక కాలువల ద్వారా గోదావరికాలువల ద్వారా గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత దామోదర్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలువకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న నటుడు గోపీచంద్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ప్రముఖ సినీ నటుడు గోపీచంద్ శ్రీనగర్ కాలనీలోని మహిళా సమాజం పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం ఆయన సిరా గుర్తు ఉన్న వేలిని మీడియాకు చూపించారు. యూసఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తనికెళ్ల భరణి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మధ్యాహ్నం 1 గంటల వరకు 31.94 శాతం పోలింగ్ నమోదైంది.నియోజకవర్గంలో ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






**తిరుమలగిరి నవంబర్ 11 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** సరైన తేమశాతం తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం తొండ, కోక్యా నాయక్ తండా,ఫణిగిరి లలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా తొండ లో ఎఫ్ పి వో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆ కొనుగోలు కేంద్రానికి ట్యాగింగ్ చేసిన మిల్లు వివరాలు ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత ముందు పంపించాలని ఇదివరకే చెప్పడం జరిగిందని, ధాన్యం తడిచినప్పటికి ఇబ్బంది లేకుంటే మిల్లులకు పంపించాలని , పౌరసరఫరాల అధికారులు మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తీసుకునే విధంగా చర్చించాలన్నారు.

అనంతరం ఇదే మండలం కోక్యానాయక్ తాండ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం డ్రైయర్ ను పరిశీలించారు. అంతేకాక రైతులతో మాట్లాడుతూ ఎంత దాన్యం తీసుకువచ్చారని? తేమశాతం ఎంత ఉందని? అడిగారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని కుప్పలు వచ్చాయని? సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తున్నది ?లేనిది? తనిఖీ చేశారు. 57 మంది రైతులు దాన్యం తీసుకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి నియమించిన ఏఓ ,ఏఈఓ వివరాలను అడగడమే కాకుండా వారితో మాట్లాడారు. ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి లారీలు, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ట్రక్ సీట్ వివరాలను అడిగారు. కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలన్నింటిని కనుక్కున్నారు. ఫణిగిరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు చేయాలని, సరైన తేమశాతంతో కొనుగోలుకు ఎన్ని కుప్పలు సిద్ధంగా ఉన్నాయని? అడిగి తెలుసుకున్నారు. హమాలీ ఎంత తీసుకుంటున్నారని? ప్రశ్నించారు. టాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ,తూకం సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి సరైన తేమ శాతం తో ధాన్యం వచ్చినట్లయితే జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు .జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము,తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి తొలిమెట్టు... జిల్లా కలెక్టర్





**. తిరుమలగిరి నవంబర్ 11 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి అడుగు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. పదవ తరగతిలో మంచి మార్కులు, విషయపరిజ్ఞానాన్ని సంపాదిస్తే ఇంటర్ తో పాటు, అన్నింటిలో రాణించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందరికీ పుస్తకాలు వచ్చాయా? సిలబస్ ఎంతవరకు అయిందని? హాస్టల్లో భోజనం బాగుందా? చదువులో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగారు.అనంతరం చదువు ప్రాధాన్యత, పదవ తరగతి ప్రాముఖ్యతను ఆయన తెలియజేస్తూ పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చేందుకు బాగా కష్టపడి చదవాలని, జీవితంలో ఏదైనా సాధించేందుకు పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు. దీనివల్ల అనుకున్న కళాశాలలో ఇంటర్లో సీటు వస్తుందని, అంతేగాక ఏదైనా ఉపాధి ,ఉద్యోగాలకు పదవ తరగతిని అడుగుతారని చెప్పారు. పరీక్షల పట్ల భయం లేకుండా చదవాలని, దానివల్ల తప్పులు లేకుండా రాస్తే మంచి మార్కులు వస్తాయని, ఇందుకు భయాన్ని వదిలివేయాలని, ఏ రోజు పాఠాలు ఆరోజు సాయంత్రం తిరిగి ఒకసారి చదువుకోవాలని, పరీక్ష వాతావరణంలో చదవడం, అభ్యసనం చేయాలని అన్నారు. ఒక అంశం పట్ల సమాచారం తెలిస్తే భయం అనేది ఉండదని, ఆత్మవిశ్వాసంతో చదవడం వల్ల అనుకున్నది సాధించవచ్చని అన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇదే ఆవరణలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకోవాలని చెప్పారు . జిల్లా కలెక్టర్ వెంట ఎంఈఓ శాంతయ్య ,తదితరులు ఉన్నారు

## ప్రముఖ కవి గేయ రచయిత అందే శ్రీ కి ఘనంగా నివాళి

**తిరుమలగిరి నవంబర్ 11 అమృత హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత,మట్టి మనుషుల యెతలను పాటలుగా మలచి జనాన్ని జాగృతం చేసిన మహాకవి అందే శ్రీ చిత్రపటానికి పుష్పగుచ్చా లుంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అందెశ్రీ మట్టి పొరల్లోంచి పుట్టుకొచ్చిన సహజ కవి అని, ఆయన తెలంగాణ ఉద్యమానికి కాకుండా మానవ సమాజంలో చైతన్యాన్ని రగిలించే కవిత్వాన్ని సాహిత్యాన్ని పాటల పద్యాల కతాంశాల రూపంలో అందించి న మహాకవి అని కొనియాడారు. తెలంగాణ సాహిత్య రంగంలో తరగని గని అందెశ్రీ. నేటి సమాజంలో అందెశ్రీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు జిల్లా నాయకులు వంగరి బ్రహ్మం, సిపిఎం నాయకులు కడెం లింగయ్య ప్రజా కళాకారుడూ బూర్గుల ప్రభాకర్ , తిరుమలగిరి మండల రజక సంఘం అధ్యక్షుడు పులిమామిడి సోమన్న,బిక్షం,రమేష్ బీసీ నాయకులు,చేను శ్రీను, బిజెపి జిల్లా నాయకులు . ధీనదయాల్, జంబు రాజ్య జన సమితి నాయకులు పత్తెపురం యాదగిరి పద్మశాలి మండల అధ్యక్షుడు



చింత కింది,సోమనారాయణ,యాదగిరి,సోమయ్య,ననుబాల మల్లయ్య,జేరిపోతుల యాదగిరి,రూపని వెంకన్న దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుడు ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే రాజా సింగ్

ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ తీవ్రంగా స్పందించారు. నిందితులుగా భావిస్తున్న కొందరి పేర్లను ప్రస్తావిస్తూ, వారు డాక్టర్లు కాదని, దేశంలో విధ్వంసం సృష్టించేందుకు సిద్ధమైన ఉగ్రవాదులని సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.ఆ వీడియోలో రాజా సింగ్ మాట్లాడుతూ డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్, డాక్టర్ షాహీన్, డాక్టర్ మొహియుద్దీన్ సయీద్, డాక్టర్ మొహమ్మద్ ఉమర్ఈ పేర్లు వింటే వీరంతా ఏదో వైద్య బృందం అని మీరు అనుకోవచ్చు. కానీ వీరు రోగుల ప్రాణాలను కాపాడే వైద్యులు కాదు. వీరంతా దురాశతో ఏర్పడిన, 72 మంది 'జన్నత్ మిషన్' సిబ్బంది. అంటే, వారందరూ ఉగ్రవాదులు" అని ఆరోపించారు.భారత్‌లో డిగ్రీలు సంపాదించి, లక్షల రూపాయలు ఖర్చు చేసి చదువుకున్నప్పటికీ, వారి మనసుల్లో మత విషం నిండిపోయిందని రాజా సింగ్ విమర్శించారు. అంతిమంగా డాక్టర్ కాకుండా ఉగ్రవాదిగా మారడానికే అయితే, ఈ చదువుల నాటకం ఎందుకు హిందువులను మోసం చేయడానికే ఇదంతా. ఈ దేశద్రోహులకు ఇళ్లు, రేషన్, ఆయుష్మాన్ కార్డులు వంటి లక్షల విలువైన సౌకర్యాలు కల్పించినా ప్రయోజనం లేదు అని అన్నారు.చివరికి ఈ జిహాదీలు మదర్సాల్లో వారికి శిక్షణ ఇచ్చిన పనులనే చేస్తారని, వారి అసలు స్వరూపం అదేనని రాజా సింగ్ తన వీడియోలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



# అనంతారంలో బయటపడ్డ కాకతీయుల కాలంనాటి సోమసూత్ర శివలింగం మరియు ఆంజనేయ విగ్రహాలు





**తిరుమలగిరి, నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని అనంతారం గ్రామంలో 11వ శతాబ్దం కాకతీయ కాలం నాటి జీర్ణమైన సోమసూత్ర శివలింగం మరియు ఆంజనేయస్వామి విగ్రహాలు బయల్పడ్డం తో కార్తీక మాసంలో అనంతారం గ్రామం లో శివలింగం కి మొదటి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించిన గ్రామ ప్రజలు మరియు వివిధ గ్రామాల శివ భక్తులు పాల్గొని భక్తితో శివలింగానికి పూజలు నిర్వహించారు.

ఇక్కడ శిలా శాసనాలు కూడా ఉన్నాయి వాటిపైన సోమ సూత్రాలు ఉన్నాయి అని ఇక్కడి ప్రజలు చెప్పుతున్నారు.

కొన్ని వందల సంవత్సరాల క్రితం ఈ శివాలయం పక్కన అనంతారం గ్రామం ఉండేదని ఇక్కడి ప్రజలు చెప్పుతున్నారు.

ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ శివ లింగం మా గ్రామంలో ఉండడం మా అదృష్టం అని గ్రామస్తులు చెపుతున్నారు.

వీటిని ఎవరూ దొంగిలించకుండా ఈ సంపదను ఎవరూ ఎత్తుకెళ్ళకుండా ప్రభుత్వము తక్షణమే పలు జాగ్రత్తలు తీసుకోవాలి అని గ్రామస్తులు అంటున్నారు.

దేవాదాయ శాఖ మరియు పురావస్తు శాఖ అధికారులు తక్షణమే పలు జాగ్రత్తలు తీసుకోవాలి అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఇంకా ఎన్నో విలువైన సంపదలు కూడా వుండవచ్చు అని గ్రామస్తులు అంటున్నారు.

# తోకల లక్ష్మీ మృతదేహానికి నివాళు లర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు



**ధర్మసాగర్ ( నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ చెందన బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల మహిళ అధ్యక్షురాలు ఇటీవల మరణించారు. తోకల లక్ష్మీ మృతదేహానికి పూలమాలవేసినివాళులర్పించిన ధర్మసాగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రసోమిరెడ్డి, బొడ్డు ప్రభుదాస్, జుబేదా లాల్ బొడ్డు ప్రతాప్,శాత బోయిన రమేష్, చాడ కుమార్,మెరుగు రాజిరెడ్డి,బొడ్డు బాలు, బైర మధుకర్,బెల్లం ప్రేమ్ కుమార్, కళ్లెపు రాజమణి, సురుగురి కవిత తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# న్యూ విజయపురి కాలనీలో రూ.కోటి 80 లక్షలతోజరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

## -పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ న్యూ విజయపురి కాలనీ లో రూ.కోటి 83 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. న్యూ విజయపురి కాలనీలో తొందరలోనే కొత్త మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.

ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. రాజ్ కుమార్ ,కాలనీ అధ్యక్షులు వెంకటేశ్ ,తెల్కల మోహన్ రెడ్డి ,నాగి రెడ్డి ,పబ్బు నర్సింహ,సల్ల ప్రభాకర్ రెడ్డి,వర్కాల మదన్ గౌడ్,పాపయ్య,శంకరయ్య,పూస సతీష్,భాస్కర్,దానయ్య,నర్సింహ కురుమ,వెంకటేశ్వర రావు,పద్మ, సుమిత్ర, సావిత్రి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహంపై దాడులు

## 5 గురు విదేశీయులను అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు



**నమస్తే హైదరాబాద్(శేర్లింగంపల్లి న్యూస్)** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న 5 గురు విదేశీయులను అరెస్ట్ చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరి ధిలోని న్యూ హాఫీస్ పెట్ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఓ ఇంట్లో గుర్తు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి, మియాపూర్ పోలీసులు సంయుక్తంగా సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. అక్కడ తనిఖీ చేయ గా విదేశీయులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. లైబేరియా దేశం లోని మొన్రోవియా సిటీ కి చెందిన డేరియస్ (28) 2021 సంవత్సరంలో విద్యాభ్యాసం నిమిత్తం భారతదేశానికి వచ్చి సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉంటూ ఓ కళాశాలలో చదువుకుంటున్నాడు. ప్రస్తుతం ఆన్లైన్లో విద్యను అభ్యసిస్తున్నాడు. ఇతనితోపాటు కెన్య దేశానికి చెందిన 2 మహిళలు ఉగాండా దేశానికి చెందిన 2 మహిళలతో కలిసి వ్యభిచారం చేయిస్తున్నట్లు గుర్తించారు. డేరియస్ తో పాటు నలుగురు విదేశీ మహిళలను అరెస్టు చేసి మియాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వారి వద్ద నుండి 4 వేల రూపాయల నగదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు మహిళలను రెస్క్యూ హోం కు తరలించగా డేరియస్ ను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వీరి వెంట ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున దేవాలయంలో దాతలను సత్కరించిన ఆలయ ఈ.వో. పెద్ది గారి శ్రీకాంత్





**ఉప్పల్, నవంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మూడు వారాలుగా ప్రతి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం శివ పార్వతుల కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సహకరించిన దాతలు విజయకుమార్, సురేష్, రాజు భాయ్, ప్రకాష్, రాకేష్, ఎస్. హరీష్ రావు, జి. ఉమేష్, మందపల్లి శ్రీనివాస రావు లను మంగళవారం దేవాలయం కార్య నిర్వహణ అధికారి పెద్ది గారి శ్రీకాంత్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ది గారి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాలకు ఇతోదికంగా సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులకు, దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలవబోతుందన్న టీపీసీసీ చీఫ్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్, ఎగ్జిట్ పోల్ ఫలితాలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అన్ని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలంతా నవీన్ యాదవ్ వైపు నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉప ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ముందుండి నడిపించారని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నవీన్ యాదవ్ తప్పకుండా గెలుస్తారని, ఆయన విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ టీపీసీసీ చీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో తాము సఫలీకృతం చెందామని ఆయన అన్నారు.



# అందెశ్రీకి పద్మశ్రీ పురస్కారం అందేలా కేంద్రాన్ని అడుగుతాం



ప్రముఖ రచయిత, జన వాగ్గేయకారుడు అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించిన సీఎం, అందెశ్రీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, ఆయన కీర్తిని శాశ్వతం చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, అందెశ్రీకి మరణానంతరం పద్మశ్రీ పురస్కారం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. “అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కోరుతూ ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశాను. త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి ఈ విషయంపై వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేస్తాను. ఇందుకు కేంద్ర మంత్రులు కూడా సహకరించాలి” అని ఆయన కోరారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ పేరు నిలిచి ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగించిన ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన మునగాల ఉమా ప్రకాష్ సెల్ ఫోన్ గత ఉగాది పండుగ రోజున దొంగిలించబడగా స్థానిక దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఉమా ప్రకాష్.ఆ సెల్ ఫోన్ కోదాడలో ఉన్నట్టు పోలీసులు నిర్ధారించి అక్కడినుండితీసుకురాగా మంగళవారం ఎస్సై ఊర సృజన్ కుమార్ సెల్ ఫోన్ ను మునగాల ఉమా ప్రకాష్ కు అప్పగించారు.వారితో పాటు సిబ్బంది యాకుబ్ ఉన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలో గచ్చిబౌలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య తాళ్ళ సుమాలిని హాజరై ప్రసంగించారు. “ దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ “ అని కొనియాడారు. “ ఆజాద్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరాల కారాగార శిక్ష అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ గారు పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు “ అని అన్నారు. విద్యార్థులు నేటి పౌరులు. నేటి విద్యార్థులు అంతర్జాలాని కి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమైనంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి” అని కోరారు. “ చెడు అలవాట్లకు (ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం) దూరంగా ఉండాలి. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్య వ్యాయామం, ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకొని అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటూ దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి”




అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి రిటైర్డ్ %×=ా% ఆఫీసరు, అధ్యాపకులు జి. రాములు, జి. హన్మంతు, కె.మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బాంబు పేలుడు ఘటనపై అమిత్ షా సమీక్షా సమావేశం



రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన బాంబు పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన నివాసంలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబీ డైరెక్టర్ తపన్ కుమార్ డేకా, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గోల్చా, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్ దాతే హాజరయ్యారు. జమ్మూకశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఘటన జరిగిన సోమవారం రాత్రి అమిత్ షా స్వయంగా ఎర్రకోట వద్ద పేలుడు సంభవించిన ప్రాంతాన్ని సందర్శించి, అనంతరం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం







**ఉప్పల్, నవంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం, తెలంగాణ మైనార్టీ సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్ర పటానికి అధ్యాపకులు, ప్రిన్సిపల్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలు అందించాలని కొనియాడారు. నవభారత విద్యా దార్శనికుడిగా స్వతంత్ర పోరాటం చేశారని పేర్కొన్నారు. అధునిక సాంకేతిక విద్య, వయోజక విద్యాభావనలకు అంకురార్పణ చేశారని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్ విద్య అనే పదం యొక్క నిజమైన అర్థాన్ని వివరించారు. విద్య అనేది భవిష్యత్ తరాలకు సంభావ్యంగా ఆదర్శ ప్రపంచాన్ని రూపొందించగల ప్రాథమిక మానవ హక్కు అని ఆయన నొక్కి చెప్పారు. ఎన్ఎస్ఎస్ పిఒ జల్దా విశ్వనాద్ మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. ఒత్తిడి లేని, విలువలు కూడిన విద్య అవసరమని తెలిపారు. లోకకవి, ప్రజాకవి డా.అందెశ్రీ కి కళాశాల బృందం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అధ్యాపకులు డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమునా రాణి, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, స్రవంతి, విజయలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో మహిళ ఆచార్యునుల కార్య శాల కార్యక్రమం



**ఉప్పల్, నవంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల లో మేడ్చల్ జిల్లా లో గల ప్రతి సరస్వతి శిశు మందిర్ పాఠశాలల నుండి మహిళ ఆచార్యునుల కార్య శాల మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల శేయోభిలాషి గోనె ప్రభాకర్ రెడ్డి , ఉప్పల్ పాఠశాల అధ్యక్షులు అంకన్నగారి మాధవ రెడ్డి ,సలహా సభ్యులు మందుముల అంజిరెడ్డి ,కార్యదర్శి మార్త్రా అనిల్ జ్యోతిప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.సమారోప్ కార్యక్రమం లో గుజ్జుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ఆచార్యుడు సమాజ శిల్పి నిరంతరం నేర్చుకుంటేనే విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించగలడని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోశాధికారి ఉప్పాజి బలవంత చారి పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 163 ఓపెన్ ప్లాట్లకు బహిరంగ వేలం

తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన లే అవుట్లలోని వివాద రహితమైన ఓపెన్ ప్లాట్లను సొంతం చేసుకునేందుకు కొనుగోలుదారులు భారీగా ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)కు చేరువలో ఉన్న తొర్రూర్, బహదూర్‌పల్లి, కుర్మల్‌గూడ ప్రాంతాల్లోని మొత్తం 163 ప్లాట్లను ఈ నెల 17, 18 తేదీల్లో బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు.ఈ వేలం ప్రక్రియ వివరాలను రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. ఈ ప్లాట్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారు తమ దరఖాస్తులను ఈ నెల 15వ తేదీలోగా సమర్పించాలని ఆయన సూచించారు. ఈ లే అవుట్లు అన్నింటిలోనూ మౌలిక వసతుల కల్పన (రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్) ఇప్పటికే పూర్తయింది. కొనుగోలుదారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ అభిరుచులకు అనుగుణంగా ఇళ్లను నిర్మించుకోవడానికి ఇవి అనువుగా ఉన్నాయని ఎండీ గౌతం స్పష్టం చేశారు.ఈ వేలంలో అత్యధికంగా తొర్రూర్ ప్రాంతంలో 200 నుంచి 500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న 125 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. ఇదివరకే తొర్రూర్ లే అవుట్‌లో 885 ప్లాట్లలో విడతల వారీగా 517 ప్లాట్లను విక్రయించగా.. ప్రస్తుతం మిగిలిన వాటికి డిమాండ్ ఎక్కువగా ఉంది. దీంతో పాటు కుర్మల్‌గూడలో 200-300 గజాల విస్తీర్ణంలో 25 ప్లాట్లు, బహదూర్‌పల్లిలో 200-1000 గజాల విస్తీర్ణంలోని 13 ప్లాట్లను విక్రయించడానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. వేలం ప్రక్రియ పెద్ద అంబర్‌పేటలోని అవికా కన్వెన్షన్‌లో జరుగుతుంది. నవంబర్ 17, 18 తేదీల్లో తొర్రూర్ ప్లాట్లకు, నవంబర్ 18వ తేదీ మధ్యాహ్నం నుంచి



బహదూర్‌పల్లి, కుర్మల్‌గూడ ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహించనున్నారు. స్థలం స్వయంగా చూసుకునేందుకు కొనుగోలుదారులు సైట్‌లను సందర్శిస్తున్నారు. ముఖ్యంగా ప్లాట్లను చూసుకుని, పక్కనే ఇళ్లు నిర్మించుకున్న వారితో మౌలిక వసతుల గురించి వాకబు చేస్తూ, వాస్తు వంటి అంశాలను పరిశీలిస్తూ వేలం పాటలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రభుత్వ ప్లాట్లకు ఉన్న నమ్మకం, వాటి వివాద రహిత స్వభావం కారణంగానే ఈ ప్లాట్లకు ఇంతటి గిరాకీ ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

# అందెశ్రీ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం

తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ప్రాణం పోసిన దిగ్గజ కవి, రచయిత అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం ఘట్ కేసర్‌లోని ఆయన స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఈ అంతిమయాత్రలో పాల్గొని.. పాడె మోసి ఆయనకు కన్నీటి వీడ్కోలు పలకడం అందరి హృదయాలను కదిలించింది. మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. అందెశ్రీ తన జీవితాన్ని, గళాన్ని, కలాన్ని నిస్వార్థంగా తెలంగాణ సమాజానికే అంకితమిచ్చారని కొనియాడారు. ఆయన చివరి రోజు వరకు సాధారణ జీవితం గడిపిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు. దివంగత కవి కుటుంబానికి అండగా నిలబడతామని ప్రకటిస్తూ.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు.


అంతేకాక.. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ఆయన రచించిన ‘జయ జయహే తెలంగాణ’ పాటను పాఠ్యాంశంగా పాఠశాల సిలబస్‌లో చేరుస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అందెశ్రీ రచనలన్నింటినీ సేకరించి పుస్తక రూపంలో తీసుకొచ్చి.. రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఆయన రాసిన ‘నిప్పుల వాగు’ పుస్తకం ఒక మార్గదర్శిగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తనకు చాలా దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు తన కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని నష్టమని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు. గతంలో గద్దర్ పాటతో పాటు, అందెశ్రీ పాట కూడా ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చిందని అన్నారు. ఆయన పేరు మీద ఒక స్మృతివనం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

చివరిగా.. అందెశ్రీకి పద్మశ్రీ గౌరవం దక్కాలని గతేడాది కేంద్రానికి లేఖ రాసినా రాలేదని గుర్తు చేశారు. ఈసారి కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి అందెశ్రీకి ఆ గౌరవాన్ని దక్కేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# వచ్చే ఏడాది వెలిగొండ నీరు

**వెనుకబడిన ప్రాంతాలపై శ్రద్ధపెట్టినట్లు వెల్లడి**
**శ్రీశైలం నుంచే కాక గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తానని చంద్రబాబు హామీ**
**పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం వద్ద ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభం**
**17 జిల్లాల్లో మరో 49 పార్కులు కూడా..**
**జిల్లాలో మూడు చోట్ల శంకుస్థాపనలు**
**వైకుంఠపాళిలో పడకుండా అభివృద్ధికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి**
**కనిగిరి కనకపట్నంగా మారబోతుందని వ్యాఖ్య**
**ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పనితీరుకు కితాబు**
**పెద్దఎత్తున తరలివచ్చిన జనం**
**ఆద్యంతం కోలాహలంగా సాగిన కార్యక్రమం**
**తక్కువ సమయంలోనూ ఏర్పాట్లలో సక్సెస్**




**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు, నవంబరు 11 : కనిగిరి నియోజక వర్గంలోని పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును సీఎం చంద్రబాబునాయుడు మంగళవారం ప్రారంభించారు. 7 జిల్లాల్లోని మరో 49 పార్కులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ నీరు, పరిశ్రమలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తే వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అందుకే జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలకు నీటి కోసం 30ఏళ్ల నాడు చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టును తానే పూర్తిచేస్తానన్నారు. వచ్చే ఏడాదికి ఎట్టి పరిస్థితుల్లో నీటిని ఇస్తామని స్పష్టం చేశారు. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు కనిగిరి ప్రాంతంలో పరిశ్రమలు వస్తున్నాయని, గతంలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటుకు అవకాశం వస్తే ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి చొరవ చూపారని, దీంతో తొలిప్లాంటు కనిగిరి ప్రాంతానికి వచ్చిందన్నారు. ప్రజాప్రతినిధులు అలా చొరవ చూపితే అభివృద్ధి వేగవంతమవుతుందని, ఆ విషయంలో ఎమ్మెల్యే ఉగ్ర చొరవను అభినందిస్తున్నా నన్నారు.

కనిగిరి కనకపట్నం కావడం ఖాయంలింగన్నపాలెం ఎంఎస్ఎంఈ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే హైవేలు దగ్గర్లో ఉంటాయని చంద్రబాబు అన్నారు. పామూరు రైల్వేస్టేషన్, రామాయపట్నం పోర్టు ద్వారా ఎగుమతులు సులువవుతాయన్నారు. ఇందాక మీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి కనకపట్నంగా మారుతుందని ఎప్పుడో బ్రహ్మంగారు చెప్పారని, అలాంటి పరిస్థితి మీ ద్వారా కలుగుతుందని తనకు చెప్పారన్నారు. నిజంగా కనిగిరి కనకపట్నం కాబోతుందన్నారు. వెలిగొండ నీరు, పరిశ్రమల ఏర్పాటు, కొత్త రైల్వేలైన్, జాతీయ రహదారుల ద్వారా ఉపాధి మార్గాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. కులం, మతం చూడకుండా అభివృద్ధికి అండగా ఉంటే అది మరింత సాధ్యమవుతుందన్నారు. గతంలో వైకుంఠపాళి ఆట ఆడారని, దానివల్ల అభివృద్ధి ఆగిందన్నారు. 2019 ఎన్నికల్లో కూడా టీడీపీ గెలిచి ఉంటే వెలిగొండ నీరు 2020కే వచ్చేవని, పరిశ్రమల ఏర్పాటు జరిగి ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందేదన్నారు. ఈ ప్రాంతంలో కరువుతో ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారు తిరిగి ఇక్కడికి వచ్చి ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలని పిలుపునిచ్చారు. ఆసాంతం.. ఉత్సాహంగా..సీఎం సభకు కనిగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. సుమారు మూడున్నర వేలమందికి వీలుగా షెడ్ ఏర్పాటు చేయగా అంతకు రెట్టింపు సంఖ్యలో పాల్గొన్నట్లు సమాచారం. మహిళలు కూడా అధికసంఖ్యలో హాజరయ్యారు. సభ ఆసాంతం హుషారుగా సాగడంతోపాటు ఆ ప్రాంతానికి చేసిన పనులకు సీఎంకు కృతజ్ఞతలు చెప్తూ ప్లకార్డులను ప్రదర్శించి మరింత ఉత్సాహంగా కనిపించారు.

ఆకట్టుకున్న ఉగ్ర ప్రసంగం

తొలుత ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కొత్త కోరికల జోలికి పోకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలుకు సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యలను వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. వాటి వల్ల తమప్రాంతానికి మేలు జరిగిందని ప్రజల చేత చెప్పించారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలతోపాటు నిమ్జ్, నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేమార్గం కోసం రూ.24 కోట్లు మంజూరు, కనిగిరి పట్టణంలో తాగునీటి కోసం రూ.173కోట్లు, పదివేల కొళాయిల మంజూరు, నియోజకవర్గానికి జేజేఎం కింద రూ.250 కోట్లు మంజూరు, రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటు, తాజాగా ఎంఎస్ఎంఈ పార్కులను ప్రస్తావిస్తూ అందుకు ప్రజల చేత హర్షధ్వానాలతో సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ట్రిపుల్ ఐటీ, ఒంగోలుకు వెళ్లకుండా ఇక్కడే ఏర్పాటయ్యేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. త్వరలో దాన్ని నిర్మించాలని కోరారు.సీఎంకు ఘనస్వాగతంసీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం లభించింది. స్థానిక ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డితోపాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ రాజాబాబు తదితరులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, డీసీసీబీ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. రెండు రోజుల్లోనే విస్తృత ఏర్పాట్లు సీఎం పర్యటన సమాచారం వచ్చినప్పటి నుంచి రెండు రోజుల వ్యవధిలోనే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా అధికారులు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటుచేయగా కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. ఉదయం 11.35కు వచ్చిన చంద్రబాబు తిరిగి మధ్యాహ్నం 1.45కు హెలికాప్టర్‌లో వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ఇదేసమయంలో జిల్లాలో మూడుచోట్ల ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు జరిగాయి. మద్దిపాడు మండలం గుండ్లాపల్లి గ్రోత్‌సెంటర్‌లో ఏర్పాటుచేసిన ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో అక్కడి ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ పాల్గొన్నారు.

# జీవితాలను చిన్నాభిన్నం చేసిన ఢిల్లీ పేలుడు

**నమస్తే హైదరాబాద్ :** సోమవారం సాయంత్రం 6.45 గంటలకు ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన భారీ పేలుడు.. దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. ఈ ఘటన దేశం మొత్తాన్ని తీవ్రంగా కుదిపేసింది. అంతకుమించి.. బాధితుల కుటుంబాల్లో అంతులేని బాధను మిగిల్చింది. ఇక వారి ఆకస్మిక మరణం.. వారి కుటుంబ సభ్యులకు ఉన్న కొండంత అండను కూల్చేసింది. క్యాబ్ డ్రైవర్, చిరు వ్యాపారి, కండక్టర్ సహా రోజూ పనిచేసుకుంటే తప్ప పూట గడవని వారు ఈ ఘటనలో మృతి చెందారు. ఇక మరికొన్ని మృతదేహాలు అయితే.. ఎవరివో గుర్తించలేని విధంగా ఛిద్రం అయిపోయాయి. దీంతో తమవారి జాడ తెలియక కుటుంబ సభ్యులు

ఈ ఒక్క ఘటన అనేక కుటుంబాల జీవితాలను తలకిందులు చేసింది. కారు పేలుడులో మృతి చెందిన వారిలో క్యాబ్ డ్రైవర్ పంకజ్ సైనీ, కాస్మోటిక్ షాప్ కోసం సరుకులు కొనడానికి వచ్చిన నోమాన్.. కండక్టర్ అశోక్ కుమార్ వంటి సామాన్యులు ఉన్నారు. వీరంతా తమ కుటుంబాలకు ఏకైక జీవనాధారం కావడం మరింత విషాదంగా మారింది. ఇక లోక్ నాయక్ జయప్రకాష్ నారాయన్ ఆస్పత్రి బయట.. బాధితుల బంధువులు.. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధతో కన్నీరుమున్నీరుగా రోదించారు. ఇక చనిపోయిన వారిలో కొందరి మృతదేహాలు గుర్తించడానికి కూడా వీలు లేకుండా దెబ్బతినడంతో మరింత క్షోభకు గురవుతున్నారు.

పంకజ్ సైనీ (బిహార్)

బిహార్‌కు చెందిన 22 ఏళ్ల పంకజ్ సైనీ.. ఢిల్లీలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతని కుటుంబానికి పంకజ్ సైనీ ఏకైక ఆధారం కాగా.. ఇప్పుడు అతడు లేకపోవడంతో ఆ కుటుంబం తీరని దుఃఖంలో మునిగిపోయింది. తన కుమారుడి మృతిపై పంకజ్ సైనీ తండ్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. "ఏం చెప్పాలి. చాందనీ చౌక్‌లో ప్రయాణికుడిని దించి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగిందని.. తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కన్నీరు పెట్టుకున్నాడు.

అశోక్ కుమార్ (డీటీసీ కండక్టర్)

ఢిల్లీలోని అమోరా ప్రాంతానికి చెందిన అశోక్ కుమార్.. పగలు ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (డీటీసీ)లో కండక్టర్‌గా పనిచేస్తూనే.. కుటుంబాన్ని నెట్టుకురావడం కోసం రాత్రి పూట సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఇక అశోశ్ కుమార్‌కు భార్య, నలుగురు పిల్లలు సహా మొత్తం 8 మంది కుటుంబానికి అతడొక్కడే జీవనాధారం. ఈ పేలుడు జరిగిన సమయంలో తన బంధువు లోకేష్ కుమార్ గుప్తాను కలవడానికి అశోక్ కుమార్ ఆ ప్రాంతానికి వెళ్లాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అశోక్ కుమార్ సైకిల్



కూడా కనిపించకపోవడంతో బంధువులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఢిల్లీ పేలుళ్లు.. బాంబ్ బ్లాస్ట్ లైవ్ వీడియో వైరల్

నోమాన్ (కాస్మోటిక్ వ్యాపారి)

ఉత్తర్‌ప్రదేశ్‌లోని షామ్లీకి చెందిన 22 ఏళ్ల నోమాన్.. తన కాస్మోటిక్ షాప్ కోసం సరుకులు కొనుగోలు చేయడానికి ఢిల్లీలోని హోల్‌సేల్ మార్కెట్ ఉన్న చాందనీ చౌక్‌కు చేరుకున్నాడు. ఈ క్రమంలోనే జరిగిన పేలుడు ధాటికి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. కష్టపడి పనిచేసే కొడుకును కోల్పోయామని.. ఇలాంటి ఘటనలకు పాల్పడేందుకు ఉగ్రవాదులు మరోసారి సాహసం చేయకుండా కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని.. నోమాన్ మామ ఫుర్కాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గుర్తు తెలియని మృతదేహాలు.. ఆగని రోదనలుఢిల్లీలోని భగీరథ్ ప్యాలెస్ ప్రాంతానికి చెందిన 34 ఏళ్ల మెడిసిన్ షాప్ ఓనర్ అమర్ కటారియా.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని శ్రావస్తి ప్రాంతానికి చెందిన.. ముగ్గురు పిల్లల తండ్రి దినేష్ కుమార్ మిశ్రా (ఇన్విటేషన్ కార్డుల షాప్‌లో పని చేసేవారు) కూడా ఈ పేలుడులో ప్రాణాలు కోల్పోయారు. తన భర్త మృతితో తాను అన్నీ కోల్పోయానని.. దినేష్ భార్య రీనా రోదించింది. కారులో జరిగిన పేలుడు తీవ్రతతో.. మరణించిన వారిలో చాలా మంది మృత దేహాలు ఇప్పటికీ గుర్తించడానికి వీలు లేకుండా పోయాయి. దీంతో తమ వారి జాడ కోసం లోక్ నాయక్ ఆస్పత్రి వెలుపల మృతుల కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు వినిపిస్తున్నాయి. ఒక్క పేలుడుతో తమ జీవితాలు ఎలా నాశనమయ్యాయో అర్థం చేసుకోలేక వారి రోదనలు మిన్నంటాయి.

# ప్రతి ఉగ్రవాదినీ వేటాడండి.. ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన అమిత్ షా



**నమస్తే హైదరాబాద్ :** ఎర్ర కోట సమీపంలో జరిగిన భారీ పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీ ఉలిక్కిపడింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఉన్నతస్థాయి భద్రతా సమావేశం జరిగింది. ఢిల్లీ కారు పేలుడుపై వెనుక ఉన్న ప్రతి కుట్రదారుడినీ వేటాడాలని అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. పేలుడుకు కారణమైన ప్రతి ఒక్కరూ.. భద్రతా సంస్థల పూర్తి ఆగ్రహాన్ని ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ కుమార్, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీష్ గోల్చా, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్ పాల్గొన్నారు.

కాగా, ఇప్పటికే అమిత్ షా పేలుడు జరిగిన స్థలాన్ని పరిశీలించారు.

ఎన్ఐఏ చేతికి దర్యాప్తు..

కాగా, ఈ కేసు దర్యాప్తును కేంద్ర హోం శాఖ.. జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%)కు అ ప్పగించింది. వెంటనే రంగంలోకి దిగిన ఎన్ఐఏ.. ఘటనా స్థలికి చేరుకుని సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. పేలుడు సంభవించిన చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపులు చర్యలు చేపట్టింది. సాక్ష్యాల సేకరణ, స్థానిక అధికారుల సమన్వయంతో.. అనుమానితుల కదలికలపై నిఘా పెట్టింది. ఘటన వెనుక కుట్రను ఛేదించేందుకు చర్యలు తీసుకుంటోంది. అయితే ఈ పేలుడుపై మొదటగా దిల్లీ పోలీసులు ఉపా చట్టం, ఎక్స్‌ప్లోజివ్స్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే కేంద్రం దీన్ని ఉగ్రచర్యగా భావిస్తున్నందున.. దర్యాప్తు ఎన్ఐఏకు అప్పగించారు. అయితే ఢిల్లీ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు నివేదికను హోం మంత్రిత్వ శాఖకు సమర్పించారు. జైషే మహ్మద్ ఉగ్రసంస్థతో ఫరీదాబాద్ డాక్టర్లకు సంబంధాలపై నివేదికలో ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారు.

ఏ ఒక్కరినీ వదలం.. ఈ పేలుడు ఘటన జరిగిన తర్వాత భూటాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. అక్కడి నుంచే కారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన 12 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాను చాలా బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానట్లు తెలిపారు. ఢిల్లీలో జరిగిన భయంకరమైన సంఘటన అందరినీ తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. బాధితుల దుఃఖాన్ని తాను అర్థం చేసుకోగలనని ప్రధాని మోదీ అన్నారు. యావత్ దేశం బాధితులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తమ భద్రతా ఏజెన్సీలు ఈ కుట్ర వెనుక ఉన్నవారి అంతు చూస్తాయని పేర్కొన్నారు. బాధ్యుల్లో ఏ ఒక్కరినీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు.

# బిహార్‌ను భయపెడుతున్న ఎగ్జిట్ పోల్స్..అవి ఎంత వరకు నిజం

**నమస్తే హైదరాబాద్ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ ముగియడంతో ప్రస్తుతం అందరి దృష్టి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై పడింది. అయితే బిహార్‌లో గత రెండు ఎన్నికల (2020, 2015)లో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు.. అసలు ఫలితాలకు ఎంత భిన్నంగా ఉన్నాయో గమనిస్తే.. తాజాగా వెల్లడి కానున్న అంచనాల పట్ల అలర్ట్‌గా ఉండాల్సిన అవసరం ఉందని అర్థం అవుతోంది. 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్‌కు పట్టం కట్టి.. సగటున 125 సీట్లు వస్తాయని అంచనా వేశాయి. కానీ తుది ఫలితాల్లో మాత్రం 125 సీట్లతో ఎన్డీఏ విజయం సాధించింది.

అంతకుముందు 2015లోనూ మహాఘట్‌బంధన్‌కు గట్టి పోటీ ఉంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినా.. ఏకంగా 178 సీట్లు సాధించి ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల గత చరిత్ర చూస్తే.. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల ఆధారంగా ఫైనల్ రిజల్ట్స్‌ను అంచనా వేయలేమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ.. ఈ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను పూర్తిగా కొట్టి పారేయలేమని చెబుతున్నారు. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పు అని.. తుది ఫలితాల్లో తేలింది. దాదాపు 11 సర్వేల సగటు ఫలితం ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్‌కు 125 సీట్లు కట్టబెట్టాయి. మెజారిటీ మార్కు 122 సీట్లు కాగా.. అంతకంటే ఎక్కువే వస్తాయని అంచనా వేశాయి. అయితే ఎన్డీఏకు కేవలం 108 సీట్లు మాత్రమే వస్తాయని భావించారు. కానీ తుది ఫలితాలు మాత్రం పూర్తిగా విరుద్ధం అని తేల్చాయి. ఎన్డీఏ కూటమి 125 సీట్లు సాధించి అధికారాన్ని చేజిక్కించుకోగా.. మహాఘట్‌బంధన్ కేవలం 110 సీట్లకే పరిమితమైంది. ఇక న్యూస్ 18-టుడేస్ చాణక్య అనే సంస్థ అయితే మహాఘట్‌బంధన్‌కు ఏకంగా 180 సీట్లు.. ఎన్డీఏకు కేవలం 55 స్థానాలు మాత్రమే వస్తాయని అంచనా వేయగా.. అది పూర్తిగా బెడిసికొట్టింది. 2015లో ఊహించని ఘన విజయం 2015 బిహార్ శాసనసభ ఎన్నికల్లో.. జేడీయూ అధినేత నితీష్ కుమార్ (జేడీయూ), లాలూ ప్రసాద్ యాదవ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ పార్టీలు కలిసి మహాఘట్‌బంధన్‌గా ఏర్పడి పోటీ చేశాయి. ఇక బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పోటీ చేసింది. దాదాపు 6 ఎగ్జిట్ పోల్స్ సగటున మహాఘట్‌బంధన్‌కు 123 సీట్లు.. ఎన్డీఏకు 114 సీట్లు వస్తాయని అంచనా వేసి.. రెండు కూటముల మధ్య గట్టి పోటీ ఉంటుందని ఊహించాయి.కానీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ.. మహాకూటమి ఏకంగా 178 సీట్లు సాధించి రికార్డు స్థాయి విజయాన్ని సాధించింది. ఇక బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి కేవలం 58 సీట్లకే పరిమితమైంది. ఈ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ మహాఘట్‌బంధన్ కూటమి వాస్తవ సీట్ల సంఖ్యను దాదాపు 55 సీట్లు తక్కువగా అంచనా వేయడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను విశ్వసించడంపై ఒక గందరగోళం నెలకొంది. 2015, 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మిశ్రమ ఫలితాలను దృష్టిలో ఉంచుకుని.. ప్రస్తుత ఎగ్జిట్ పోల్స్ అంచనాలను రాజకీయ విశ్లేషకులు, పార్టీలు అత్యంత అప్రమత్తతతో పరిశీలించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ.. తుది తీర్పు కోసం ఓట్ల లెక్కింపు రోజు వరకు వేచి చూడక తప్పదని పేర్కొంటున్నారు.



# సంఘటితశక్తిగా హక్కులను సాధించుకోవాలి కార్తీక వన సమారాధనలో వక్తల పిలుపు

**నమస్తే హైదరాబాద్,** ముదినేపల్లిలో నాయీ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన లో నాయకులు మాట్లాడుతూ సంఘటిత శక్తిగా ఎదిగిన నాడే హక్కులను సాధించుకోగలుగుతామని వక్తలు పిలుపునిచ్చారు. ముదినేపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి నాయిబ్రాహ్మణ సంఘం రెండవ వార్షిక కార్తిక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం విధి విధానాలు కార్యాచరణ చర్చించారు. అనంతరం వనసమారాధన విశిష్టతను పంచుకుని , అన్న సమారాధనలో పాల్గొన్నారు. సంగీత కచేరీలు అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సండ్లూరి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు దాలిపర్తి లక్ష్మీనారాయణ , కార్యదర్శి కోసూరి రమణమూర్తి , సంయుక్త కార్యదర్శి పావులూరి హరికృష్ణ , ట్రెజరర్ గాజులపల్లి రాజశేఖర్ , సంఘ ప్రముఖులు , నాయిబ్రాహ్మణ సంఘీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో నారా లోకేశ్ కీలక సమావేశం



**నమస్తే హైదరాబాద్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, నాయకులకు ఆయన పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.టీడీపీ సిద్ధాంతం ప్రకారం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ విధానం పక్కాగా అమలవ్వాలి. ప్రతీ కార్యకర్తకు తగిన గౌరవం, ప్రాధాన్యం దక్కేలా చూడాలి. అధికారంలోకి వచ్చామన్న భావనతో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత కసితో, పట్టుదలతో పనిచేశామో, ఇప్పుడు అంతకుమించిన ఉత్సాహంతో పనిచేసి కార్యకర్తలకు అండగా నిలవాలి అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలకు, కార్యకర్తలకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు తప్పనిసరిగా 'గ్రీవెన్స్' కార్యక్రమాలు నిర్వహించాలని లోకేశ్ ఆదేశించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని తమ స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులను ఈ నెలాఖరులోగా భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులన్నింటినీ సమీక్షించి, వారికి చట్టపరంగా న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.రాష్ట్రంలోని అన్ని జోన్ల కోఆర్డినేటర్లు తమ పరిధిలోని ఇంఛార్జ్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని లోకేశ్ సూచించారు. ముఖ్యంగా జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో టీడీపీ ఇంఛార్జ్‌లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. జోనల్ కోఆర్డినేటర్లు ప్రతి నియోజకవర్గంలో పర్యటించి, పార్టీ వ్యవహారాలపై సమీక్షలు జరపాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు మధ్య సత్సంబంధాలు పెంచే బాధ్యత కోఆర్డినేటర్లదేనని స్పష్టం చేశారు. క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి కార్యకర్తలు, కుటుంబ సాధికార సారథులతో సమావేశాలు నిర్వహించి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నారు.ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు పింఛన్ల పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని జోనల్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమాలపై వారు సమర్పించే నివేదికలను పార్టీ అధిష్ఠానం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని తెలిపారు. పార్టీ ప్రమాద బీమాకు సంబంధించిన చెక్కులను కూడా సకాలంలో బాధిత కుటుంబాలకు అందజేయాలని ఆదేశించారు. ప్రతీ నాయకుడు పార్టీ నిర్దేశించిన మార్గంలోనే నడవాలని, సమష్టి కృషితో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

# ఢిల్లీ పేలుడులో అసలు సూత్రధారి లేడీ డాక్టర్



**నమస్తే హైదరాబాద్ :** నవంబరు 10న హర్యానాలోని ఫరీదాబాద్‌లో భారీ ఎత్తున్న పేలుడు పదార్థాలు లభ్యమైన ఘటనలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌కు చెందిన అదీల్ అహ్మద్ రథర్, ముజామిల్ షకీల్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు.. 2,900 కిలోల పేలుడు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో లక్నోకు చెందిన షహీనా షాహిద్ అనే మహిళా వైద్యురాలిని అరెస్ట్ చేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహమ్మద్ భారత్‌లో మహిళా విభాగం ఏర్పాటు, నియామకాల్లో డాక్టర్ షహీనా కీలక పాత్ర పోషించినట్టు ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. డాక్టర్ షహీనాకు జైషే మహిళా విభాగం 'జమాత్ ఉల్ మొమినాత్' భారత్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నాయి. పాక్‌లో ఈ విభాగానికి మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ చీఫ్‌గా వ్యవహరిస్తోంది. ఢిల్లీ పేలుడులో ఆమె కూడా కీలకంగా వ్యవహరించినట్టు సమాచారం.

అధికారులు తెలిపిన ప్రకారం డాక్టర్ షహీనా షాహిద్ లక్నోలోని లాల్ బాగ్‌కు చెందినవారు. ఫరీదాబాద్‌లోని జైషే ఉగ్ర కుట్ర భగ్నం చేసిన తర్వాత ఆమెను అదుపులోకి తీసుకున్నారు. దాడులకు నిధులు, ఉగ్రవాద ఆపరేషన్లను సులభతరం చేయడానికి కీలకంగా వ్యవహరించినట్టు భావిస్తున్నారు. షహీనాకు చెందిన కారులోనే ఏకే-47 రైఫిల్ స్వాధీనం చేసుకున్నారు. అల్-ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తోన్న షహీనాకు.. కశ్మీర్ డాక్టర్ ముజామిల్ గనాయ్ అలియాస్ ముసైబ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నట్టు తెలిసింది. ఫరీదాబాద్‌లో అతడు అద్దెకు తీసుకున్న రెండు గదుల నుంచి 2,900 కిలోల పేలుడు పదార్థాలు లభ్యం కావడం ముజామిల్‌ను అరెస్ట్ చేశారు.

జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో కోయిల్‌కు చెందిన ముజామిల్ అల్ ఫలాహ్ యూనివర్సిటీలో వైద్యుడిగా పనిచేస్తున్నారు. శ్రీనగర్‌లో సైనికులను హెచ్చరిస్తూ జైషే మహమ్మద్‌కు మద్దతుగా పోస్టర్లు అతికించిన కేసులో జమ్మూ కశ్మీర్ పోలీసులు అతడ్ని అరెస్ట్ చేయడంలో ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చింది. రైఫిల్, పిస్టల్, పేలుడు పదార్థాలను దాచిపెట్టిన కారును షహీనాదిగా దర్యాప్తు అధికారులు గుర్తించారు. విచారణలో అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా అమ్మోనియం నైట్రేట్‌గా భావిస్తోన్న 350 కిలోల పేలుడు సామాగ్రి, 20 టైమర్లు, ఇతరు అనుమానిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

ఇక, భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో జైషే ఉగ్రవాద సంస్థకు కోలుకోలేని దెబ్బ తగిలింది. దీంతో తిరిగి తన ప్రభావాన్ని విస్తరించేందుకు కసరత్తు ప్రారంభించింది. ఆ ప్రయత్నాల్లో భాగంగా 'జమాత్ ఉల్ మొమినాత్' పేరుతో తొలిసారి మహిళా విభాగం ఈ అక్టోబర్‌లో ఏర్పాటు చేసినట్లు సమాచారం.

నిఘా వర్గాల ప్రకారం ఈ కొత్త విభాగానికి నియామక ప్రక్రియ అక్టోబర్ 8న బహావల్పూర్‌లో ఉన్న మర్కజ్ ఉస్మాన్-ఓ-అలీ కేంద్రంలో మొదలైంది. దీనికి నేతృత్వం వహించేది మసూద్ అజ్హర్ సోదరి సాదియా అజ్హర్. ఈ సంస్థ, బహావల్పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరిపూర్, మాన్సెహ్రాలో ఉన్న తమ విద్యా కేంద్రాల్లో అభ్యసిస్తున్న ఆర్థికంగా బలహీనమైన మహిళలను, అలాగే జైషే కమాండర్ల భార్యలను కూడా ఇందులో చేర్చుకుంటున్నారు.

# ఏ ఒక్కరినీ వదిలి పెట్టం':,,,, ప్రధాని మోదీ



**నమస్తే హైదరాబాద్ :** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఘోర కారు పేలుడు ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోదీ.. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన 13 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యంగా ఈ రోజు నేను చాలా బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని అన్నారు. నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన భయంకరమైన సంఘటన అందరినీ తీవ్రంగా కలచివేసిందని తెలిపారు.

బాధితుల దుఃఖాన్ని తాను అర్థం చేసుకోగలనని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. యావత్ దేశం వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా మా ఏజెన్సీలు ఈ కుట్ర వెనుక ఉన్నవారి అంతు చూస్తాయని పేర్కొన్నారు. బాధ్యుల్లో ఏ ఒక్కరినీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని హెచ్చరించారు. బాధితులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు.

సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఎర్రకోట ట్రాఫిక్ సిగ్నల్ సమీపంలో ఒక ఐ20 కారు పేలిపోయింది. ప్రాథమిక దర్యాప్తులో ఢిల్లీ పోలీసులు ఈ పేలుడును ఆత్మాహుతి దాడిగా అనుమానిస్తున్నారు. అదే రోజు ఉదయం ఫరీదాబాద్‌లో ఉగ్రకుట్రను భగ్నం చేయగా.. భయపడిన నిందితుల్లో కొందరు ఈ ఆత్మహత్య దాడికి పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. ముఖ్యంగా పేలిపోయిన కారులోని డ్రైవర్‌గా భావిస్తున్న డాక్టర్ ఉమర్ మొహమ్మద్ తొలి ఫొటోను దర్యాప్తు సంస్థలు ఇప్పటికే విడుదల చేశాయి. అతడే ప్రధాన సూత్రధారి అని కూడా అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ దాడికి పాల్పడిన వారికి ఉగ్రవాద సంస్థలైన జైష్-ఎ-మొహమ్మద్ (%జీవవీ%), అన్సార్ గజ్వత్-ఉల్-హింద్ (%ూా+బఎ%) తో సంబంధాలు ఉన్నాయని అనుకుంటున్నారు. ముఖ్యంగా కాశ్మీర్, హర్యానా, ఉత్తర ప్రదేశ్‌లలో వీరు దాచిన పేలుడు పదార్థాలు, తుపాకులు, ఇతర ఆయుధాలను సోమవారం రోజే పట్టుకున్నారు. పలుచోట్ల ఉగ్రకుట్రలను భగ్నం చేశారు.ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డాక్టర్లు సహా ఎనిమిది మందిని అరెస్టు చేశారు. అత్యంత ముఖ్యంగా దర్యాప్తు అధికారులు ఏకంగా 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో అమ్మోనియం నైట్రేట్ (360 కిలోలు), పొటాషియం నైట్రేట్, సల్ఫర్, చైనీస్ స్టార్ పిస్టల్, బెరెట్టా పిస్టల్, ఏకే-56 రైఫిల్, ఏకే-47, ఏకే క్రింకోవ్ రైఫిల్ వంటి భారీ ఆయుధాలు ఉన్నాయి. దర్యాప్తు సంస్థల దాడులతో నెట్‌వర్క్ సభ్యులలో భయాందోళనలు చెలరేగడంతో.. కొందరు అనుమానితులు ఫరీదాబాద్ నుంచి బాదర్‌పూర్ సరిహద్దు మీదుగా ఢిల్లీలోకి ఒక వాహనాన్ని తీసుకువచ్చారని, అందులోనే పేలుడు జరిగి ఉండవచ్చని వర్గాలు పేర్కొన్నాయి.

# భూమి కింద చీలిపోతున్న టెక్టోనిక్ ప్లేట్.. భారత్‌కు భారీ భూకంపాల ముప్పు



**నమస్తే హైదరాబాద్ :** పైకి భూమి శాంతంగానే కనిపిస్తున్నా.. భూగర్భంలో మాత్రం అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటి కారణంగానే అప్పుడప్పుడూ భూకంపాలు సంభవిస్తూ ఉంటాయి. ఇలాంటి భూకంపాలను ముందుగా గుర్తించేందుకు భూగర్భ శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు చేస్తూ ఉంటారు. సాధారణంగా భూమి కింద ఉండే టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొనడం వల్ల భూకంపాలు సంభవిస్తుంటాయి. ఇక సముద్రం కింద ఇలాంటివి జరిగినపుడు.. సునామీలు ఏర్పడతాయి. భూమి ఏర్పడిన మొదట్లో ఈ టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొనడం వల్లే.. పర్వతశ్రేణులు ఏర్పడ్డాయి. అయితే.. ప్రస్తుతం భారత టెక్టోనిక్ ప్లేట్లు చీలిపోతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటి కారణంగా భారత్.. భవిష్యత్‌లో భారీ భూకంపాలను ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

భూమి అంతర్గత నిర్మాణానికి సంబంధించి అమెరికన్ జియోఫిజికల్ యూనియన్ (ఏజీయూ) 2023 సమావేశంలో శాస్త్రవేత్తలు సంచలన ఆవిష్కరణను ప్రకటించారు. భారత్ టెక్టోనిక్ ప్లేట్ టిబెట్ పీఠభూమి కింద లోతుగా చీలిపోతూ.. రెండు పొరలుగా విడిపోతోందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను డీలామినేషన్ అని శాస్త్రవేత్తలు పిలుస్తున్నారు.

భారత, యూరేషియన్ టెక్టోనిక్ ప్లేట్‌ల ఘర్షణ కారణంగానే.. హిమాలయాలు ఆవిర్భవించడం, టిబెట్ పీఠభూమి నిర్మాణం జరిగిందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే.. తాజా భూకంప డేటా.. ఈ టెక్టోనిక్ ప్లేట్ల ఘర్షణ మరింత సంక్లిష్టంగా ఉందని రుజువు చేసింది.

టెక్టోనిక్ ప్లేట్ ఎలా చీలుతోంది?

తాజా అధ్యయనం కోసం శాస్త్రవేత్తలు 94 అబ్జర్వేషన్ స్టేషన్ల నుంచి %ూ%-వేవ్స్ (క్షితిజ సమాంతర), %ూ%-వేవ్స్ (నిలువు) డేటాను విశ్లేషించారు. దీని ద్వారా ఇండియన్ ప్లేట్ లోపలి నిర్మాణం 3డీ మోడల్‌ను రూపొందించారు. ఈ డేటా ప్రకారం.. భారత టెక్టోనిక్ ప్లేట్‌లోని దట్టమైన దిగువ పొర విడిపోయి.. భూమి మాంటిల్‌లోకి మునిగిపోయి కరిగిపోతోందని గుర్తించారు. అదే సమయంలో.. తేలికైన పైపొర మాత్రం యూరేషియన్ ప్లేట్‌ను ఢీకొంటూ ఉత్తరం వైపునకు కదులుతోందని తెలిపారు. ఖండాలు ఈ విధంగా ప్రవర్తిస్తాయని తమకు తెలియదని.. నెదర్లాండ్స్‌లోని ఉట్రెక్ట్ యూనివర్సిటీ జియోడైనమిసిస్ట్ డౌవే వాన్ హిన్స్‌బెర్గెన్ వెల్లడించారు. ఎర్త్ సైన్స్‌కు ఇది చాలా ముఖ్యమైన విషయమని పేర్కొన్నారు.

హిమాలయాలు ఎందుకు పెరుగుతున్నాయి?

భారత టెక్టోనిక్ ప్లేట్ చీలిక కారణంగా.. దిగువ ప్లేట్ మాంటిల్‌లోకి మునిగిపోతున్నప్పటికీ.. పై పొర మాత్రం ముందుకు కదులుతూ ఒత్తిడిని పెంచుతోందని గుర్తించారు. ఇలా నిరంతరం కదలడం వల్ల టిబెట్ కింద లోతైన పగుళ్లు, భూకంప ఒత్తిడి ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ పగుళ్లను విశ్లేషించడం ద్వారా.. శాస్త్రవేత్తలు ఆ ప్రాంతంలో తరచుగా భూకంపాలు ఎందుకు సంభవిస్తున్నాయి అనేది తెలుసుకునే అవకాశం కలగనుంది. అదే సమయంలో కొన్ని ప్రాంతాలు మాత్రమే ఎందుకు వేగంగా పెరుగుతున్నాయి అనే విషయాలను కూడా తెలుసుకోవచ్చని చెబుతున్నారు.

భూకంప హెచ్చరికలు

ఈ ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్ దిగువ భాగం మరింత మునిగిపోయే కొద్దీ.. వాటి పగుళ్ల వెంట భారీ ఒత్తిడి ఏర్పడి.. భవిష్యత్తులో భారీ మొత్తంలో భూకంపాలకు దారితీసే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ ఆవిష్కరణ కేవలం భూగర్భ శాస్త్ర సిద్ధాంతాలను మార్చడమే కాకుండా.. హిమాలయ ప్రాంతం ఎదుర్కొంటున్న భూకంప ప్రమాదాలను మరోసారి నొక్కి చెబుతోంది.

# పసికందు ఏం చేసింది పాపం


**నమస్తే హైదరాబాద్ :** చంద్రగిరి, నవంబరు 11: మహిళల మధ్య వివాదంలో ఓ పసికందు ప్రాణాలు కోల్పోయింది. పోలీసుల కథనం మేరకు మదనపల్లె సమీపంలో బి.కొత్తకోటకు చెందిన క్రిష్ణానాయక్, ప్రసన్నలకు 8ఏళ్ల క్రితం పెళ్లయింది. వీరు చంద్రగిరిలో మూలస్థాన ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఉంటున్నారు. గత ఏడాది జూలై 31న క్రిష్ణానాయక్ మృతి చెందాడు. అప్పటికే ప్రసన్న గర్భవతి. పాప దీక్షితాప్రియకు జన్మనిచ్చింది. ఇటీవల తిరుపతి కొర్లగుంటలో ఉంటున్న మిట్టపాలెంకు చెందిన సుబ్రమణ్యం, ప్రసన్నల మధ్య వివాహేతర బంధం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న సుబ్రమణ్యం భార్య ఉమ, మరో మహిళ దుర్గ మంగళవారం ప్రసన్న ఇంటికి వచ్చారు. గట్టిగా ఆమెతో గొడవ పడ్డారు. ఈక్రమంలో ప్రసన్నపై ఉమ దాడి చేసింది. అదే సమయంలో ఆమె చేతిలో ఉన్న ఏడాది బిడ్డ దీక్షితాప్రియకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించి చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని దీక్షితాప్రియ మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ వైద్య కాలేజీల ప్రేవేట్ నిలుపుదల పై రచ్చబండకార్యక్రమం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు జరుగుతున్న కోటి సంతకాల సేకరణ ు అది కేవలం ఒక సంతకం కాదు, కోటి గుండెల నిరసన అని ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఏం.పి.పి. రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ ఉదయం ముదినేపల్లి మండలం గురజ గ్రామం లో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో జరిగిన రచ్చబండ కార్యక్రమం లో ఎం.పీ.పీ. రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ చేస్తూ పేదలకు వైద్య విద్య అందకుండా.పి.పి.పి విధానాన్ని రద్దు చేసేందుకే కోటిసంతకాల సేకరణ చేస్తున్నామని,పి.పి.పి. విధానాన్ని రద్దు చేసేంతవరకు,పార్టీలకు అతీతంగా అందరూ ఒక్కటిగా కలసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ జరిగితే పేద మధ్యతరగతి పిల్లలందరూ మెడికల్ చదవడం చాలా కష్టమని అధిక ఫీజులు కట్టలేరని,ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ నిలిపివేయాలని,ప్రభుత్వానికి చేరేలా,అందరూ ఒక్కటై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండించాలని కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలియ చేశారు ఈ కార్యక్రమం లో.. రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి గంటా సంధ్య, జిల్లా అధికార ప్రతినిధి మొత్రు ఏసుబాబు,మండల వైస్-ఏం.పి.పి రాచురి రాధ,మండల పార్టీ అధ్యక్షులు బోయిన రామరాజు,మండల పరిషత్ కో -ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,గ్రామం పార్టీ అధ్యక్షులు మామిడిపల్లి రాచురి కుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**నమస్తే హైదరాబాద్ : :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తానుంటే క్షేమంగా ఉంటామనే నమ్మకంతో తనకు ప్రజలు ఓట్లు వేశారని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. పెన్షన్‌లు రూ. 4 వేలు, రూ. 6 వేలు, రూ. 15 వేలు ఇచ్చే ఏకైక ప్రభుత్వం మనదేనని ఆయన స్పష్టం చేశారు.తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ నగదు ఇస్తున్నామన్నారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ చేసి చూపించామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉండటం వల్ల కొన్ని పనులు కొంత ఆలస్యం అవుతున్నాయని వివరించారు. ఇంత అనుభవం ఉన్నా తనకే ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతుబట్టడం లేదన్నారు. అయితే తనకు భయం లేదని.. అయిన ముందుకు సాగుతానని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. కేర్ ఫుల్‌గా డ్రైవ్ చేసే వ్యక్తిని కాబట్టి.. సురక్షితంగా ఒడ్డుకు తీసుకెళ్తానని భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు. తాను సైతం రాత్రింబవళ్లు పని చేస్తున్నానన్నారు.సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఏపీకి రూ. 10 లక్షల పెట్టుబడులు వచ్చాయని వివరించారు. విశాఖపట్నం వేదికగా జరగనున్న భాగస్వామ్య సదస్సు ద్వారా మరో రూ. 10 లక్షల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. గూగుల్ ద్వారా రూ. లక్షా 25 వేల కోట్లు రానున్నాయని.. వాటిని ఐదేళ్లలో విశాఖపట్నంలో ఖర్చు పెట్టబోతున్నామన్నారు. కేంద్రం నగదు ఇస్తే.. మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. వారి చేతకాని పాలనతో.. కోట్లాది రూపాయల నిధులు కేంద్రం వద్ద ఆగిపోయాయన్నారు. వాటన్నింటినీ మళ్లీ సరిచేసి అమలు చేస్తామని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఏపీకి ఉన్న బ్రాండ్‌ను అంతా భ్రష్టు పట్టించారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ అందరిలో నమ్మకం కల్గించి..పెట్టుబడిదారులను తీసుకువస్తున్నామన్నారు. ఎవరైనా అసంతృప్తితో ఉంటే.. అందుకు కారణం తెలుసుకుని సమస్యను పరిష్కరిస్తున్నానన్నారు. కష్టపడి పని చేయకండి.. ఇష్టపడి పని చేయండంటూ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు సూచించారు. తాను ఉద్యోగులకు అండగా ఉంటానని.. అందరం కలిసి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. భగవంతుడు తనకు అన్ని అవకాశాలు ఇచ్చాడని.. తాను ప్రజల కోసమే పని చేస్తున్నానని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలం తాను సీఎంగా ఉన్నానంటే.. అది ప్రజల ఆదరణ, అభిమానమే కారణమన్నారు. శాశ్వతంగా మీ వాడిగా ఉంటాను.. అన్ని విషయాల్లో తోడుగా ఉంటానని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా సయ్యద్ నషీద్ అహ్మద్‌ను లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారంతో సీఎం చంద్రబాబు సత్కరించారు. అలాగే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఆయన సన్మానించారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని నేడు మనం జరుపుకుంటున్నామన్నారు. ఈ రెండూ చూస్తే ఒక చరిత్ర అని..మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు మనమంతా నివాళి అర్పించాలన్నారు.

దేశంలో నేడు నాలెడ్జ్ ఎకానమీ వచ్చిందంటే.. అందుకు నాందీ పలికిన వ్యక్తి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని గుర్తు చేశారు. 1951లో దేశంలో తొలి ఐఐటీ స్థాపించిన వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని చెప్పారు. అలాంటి మహనీయులను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అబ్దుల్ కలాం రాష్ట్రపతి కావడానికి తాను ఆ రోజు సహకరించానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తాను మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని.. మీకు అండగా ఉంటానని వారికి సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో మైనార్టీల కోసం చేసిన సంక్షేమాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు.

# జాతీయ అవార్డుకు ఎంపికైన మురుగుమ్మి



**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 : డ్వామా నీటి సంరక్షణ పథకంలో జాతీయ ఉత్తమ పురస్కారానికి కనిగిరి నియోజకవర్గ పరిధిలోని మురుగుమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అక్కడి వాటర్ షెడ్, ఇతరశాఖల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య విధానాలను పాటించారు. పలురకాలైన సహజ పద్ధతుల్లో వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలమట్టం పెంపొందించడంలో విజయం సాధించారు. కందకాల పనులు, చిన్న, పెద్ద ఊటకుంటలు, పాండ్స్, అమృత్ సరోవర్లు, పూడికతీత పనులు చేయడం ద్వారా సుమారు 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిల్వ చేశారు. అందుకోసం 51 పనులకు రూ.97 లక్షలు వెచ్చించారు. ఆయా పనులను కేంద్ర బృందం ఇటీవల తనిఖీలు చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి మత్రిత్వశాఖ, జలవనరుల శాఖ ఇచ్చే జాతీయ ఉత్తమ నీటి పురస్కార అవార్డుకు ఆ పంచాయతీని ఎంపిక చేశారు. ఈనెల 18న రాష్ట్రపతి చేతుల మీదుగా న్యూఢిల్లీలో ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.5 లక్షల నగదు బహుమతిని అందుకోనున్నారు.

# చెప్పుల కారణంగా దొరికిపోయిన అంతర్రాష్ట్ర ముఠా



**నమస్తే హైదరాబాద్ :** సముద్రంలో ఈది పిల్లకాలువలో మునిగి చచ్చినట్లు.. అని మన పెద్దోళ్లు చెప్పిన మాట గుర్తుందా.. అలాగే ఉంది ఈ దొంగల యవ్వారం. పేరుకేమో అంతర్రాష్ట్ర దొంగల ముఠా . ఒకొక్కక్కరిపై పదుల సంఖ్యలో కేసులు.. కానీ ఓ చిన్న తప్పుతో పోలీసులకు దొరికిపోయారు. అది కూడా చెప్పుల కారణంగా.. దీంతో ప్రస్తుతం ఊచలు లెక్కబెట్టాల్సి వస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన తరుణ్ కుమార్ రాజు, ఎలెయ్ రాజు, మావుళ్లు, లోకేష్, రాజి, మరో బాలిక. వీరంతా చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. భీమవరంలోని చిన్నపేటలో ఉంటారు. అయితే చిన్నప్పుడే వీరి జీవితం గాడి తప్పింది. చెడు వ్యసనాలకు అలవాటు పడ్డారు. ఈ వ్యసనాల కోసం డబ్బులు అవసరమయ్యాయి. దీంతో దొంగతనాలు ప్రారంభించారు. వీరిలో తరుణ్ కుమార్ రాజు మీద ఇప్పటికే 41 కేసులు ఉన్నాయి. ఎలెయ్ రాజుపై 30 కేసులు ఉన్నాయి. అయితే వీరంతా ఓ ముఠాగా ఏర్పడ్డారు. గోదావరి జిల్లాల్లో చోరీలు మొదలుపెట్టారు. ఒకటీ రెండు కాదు భారీ సంఖ్యలో చోరీలు చేశారు. ఈ చోరీ సొమ్మును బాలికకు, లోకేష్‌కు అందిస్తూ వచ్చారు.ఈ క్రమంలోనే ఈ ఏడాది మే నెలలో పోలీసులకు దొరికిపోయారు. కొన్ని రోజులు రాజమండ్రి జైలులో రిమాండ్‌లో ఉన్నారు. అక్టోబర్ నెలలో రాజమండ్రి జైలు నుంచి బెయిల్ మీద బయటకు వచ్చారు. అయితే ఆ తర్వాతే మనోళ్లు ప్లాన్ మార్చారు. గోదావరి జిల్లాల్లో చోరీలు చేస్తే దొరికిపోతామనే భయంతో.. తమ మకాం హైదరాబాద్‌కు మార్చారు.

నవంబర్ నాలుగో తేదీన ఈ ఐదుగురు. మరో బాలిక కలిసి హైదరాబాద్‌కు బస్సులో బయల్దేరారు. అయితే ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్దకు రాగానే ఓ బైక్ చోరీ చేసేందుకు మంచి అవకాశం వచ్చింది. దీంతో బైక్ చోరీ చేశారు. నవంబర్ ఐదో తేదీన నాదర్‌గుల్‌లోని కమ్మగూడలో గది అద్దెకు తీసుకున్నారు. ఆ రోజే హయత్‌నగర్ వద్ద మరో బైక్ చోరీ చేశారు. ఈ రెండు బైక్‌లపై తిరుగుతూ ఆలయాలు, షాపులు, ఇళు ఇలా వరుసగా 12 చోట్ల దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ డబ్బులతో కమ్మగూడ చేరుకున్నారు. అక్కడే పార్టీ చేసుకుని.. అదే రోజు భీమవరం వెళ్లిపోయారు. అయితే మరోసారి చోరీ చేయాలని నిర్ణయించుకుని నవంబర్ 7న మరోసారి అద్దెకు తీసుకున్న గదికి చేరారు.మరోవైపు హైదరాబాద్‌లో వరుస చోరీలతో పోలీసులు అలర్ట్ అయ్యారు. సౌత్‌ఈస్ట్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు దొంగల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే దొంగల వేలిముద్రలు, సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించారు. అయితే ఎలాంటి ఉపయోగం లేకపోయింది. అయితే ఐఎస్ సదన్ పరిసరాల్లోని సీసీ టీవీ ఫుటేజ్‌లో.. బైక్ మీద వెళ్తున్న ఇద్దరు యువకుల బూట్లు, చెప్పులు పోలీసులకు వింతగా కనిపించాయి.అలాగే వారి తీరుపైనా అనుమానం కలిగింది. వీటి ఆధారంతో చంపాపేట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ చెప్పులు ధరించిన యువకుడు ద్విచక్రవాహనంపై వస్తున్నట్టు గమనించారు. అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించటంతో.. చోరీ చేసినట్టు అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు నిందితులు, బాలికను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు బైక్‌లు, రూ.17,104 నగదు, నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు.. బాలికను జువనైల్ హోమ్‌కు తరలించారు.

# నరసరావుపేటలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు

## స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




**నమస్తే హైదరాబాద్ :** నరసరావుపేట, నవంబర్ 11, 2025: భారత స్వాతంత్ర్య సమరయోధుల్లో ముఖ్యమైన వ్యక్తిత్వం, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా ప్రసిద్ధి చెందిన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ల 137వ జయంతి ఉత్సవాలు నరసరావుపేటలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ముస్లిం మైనారిటీ సోదరులు, ఉమ్మడి కూటమి నాయకులు, విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలనాడు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వారి జీవితం, స్వాతంత్ర్య సమరంలోని కృషి, విద్యా రంగంలో చేసిన సేవల గురించి వివరించారు. సభకు ముందుగా మౌలానా ఆజాద్‌ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరాజ్ ధనుంజయ్, మైనారిటీ సంఘం నాయకులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అమరత్వం సంపాదించిన మహానుభావులు అని అన్నారు . 1888, నవంబర్ 11న మక్కాలో జన్మించిన ఆయన, చిన్నప్పటి నుంచే ఇస్లామిక్ విద్యలో పాండిత్యం పొంది, హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతిపాదకుడిగా మారారు. గాంధీజీతో కలిసి ఖిలాఫత్ ఉద్యమం, నాన్-కోఆపరేషన్ మూవ్‌మెంట్‌లలో కీలక పాత్ర పోషించారు. బ్రిటిష్ పాలిత ప్రభుత్వం చేత 1921లో జీవిత ఖైదు శిక్ష అనుభవించినప్పటికీ, వారి ధైర్యం, త్యాగాలు దేశ స్వాతంత్ర్యానికి మార్గదర్శకాలుగా నిలిచాయి. స్వాతంత్ర్యానంతరం భారతదేశ మొదటి విద్యా మంత్రిగా 1947 నుంచి 1958 వరకు పనిచేసిన ఆయన, జాతీయ విద్యా విధానాన్ని రూపొందించారు. ఐ.ఐ.టీలు, ఐ.ఐ.ఎస్‌సీల స్థాపనకు మార్గదర్శకత్వం వహించారు. 'భారతీయ విద్యా సంస్కరణలు' పేరుతో ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిన ఆయన, విద్యను సామాజిక సమానత్వానికి సాధనంగా మార్చారు. ముస్లిం మైనారిటీల విద్యా అభివృద్ధికి దోహదపడ్డారు. ఆయన రచనలు 'గుబ్బార్-ఏ-ఖాక్', 'ఇండియా విన్స్ ఫ్రీడమ్' వంటివి దేశ చరిత్రను ఆవిష్కరిస్తాయి," అని వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి దేశభక్తుల గురించి, స్వాతంత్ర్య సమరయోధుల గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విధంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవడం వల్ల యువతలో దేశభక్తి పెరుగుతుంది. భారతదేశం లౌకిక దేశమని, అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించబడ్డాయి. ఈ ఆదర్శాలను అనుసరించి నరసరావుపేటలో విద్యా కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తాము," అని డాక్టర్ అరవింద్ బాబు హామీ ఇచ్చారు. సమావేశంలో మౌలానా ఆజాద్‌ల జీవిత చరిత్రపై చర్చా సెషన్, విద్యార్థులకు బహుమతుల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం ద్వారా మౌలానా ఆజాద్‌ల వారసత్వాన్ని కొత్త తరానికి పరిచయం చేయడంలో విజయవంతమైంది.

# ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఆపరేషన్ మావోయిస్టుల కార్యకలాపాలను అణచివేయడంలో కీలక ముందడుగు అని పోలీసు అధికారులు వెల్లడించారు.పక్కా నిఘా సమాచారంతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపూర్, దంతెవాడ జిల్లాల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు సంయుక్తంగా అడవుల్లోకి వెళ్లాయి. ఉదయం 10 గంటల సమయంలో భద్రతా బలగాలను గమనించిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించగా, బలగాలు దీటుగా ఎదురుకాల్పులు జరిపాయి. సాయంత్రం వరకు కాల్పులు అడపాదడపా కొనసాగాయి.ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్ గన్స్, .303 రైఫిల్స్‌తో పాటు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. మావోయిస్టుల యూనిఫాంలు, కమ్యూనికేషన్ పరికరాలు, విప్లవ సాహిత్యం పుస్తకాలు కూడా లభించాయని తెలిపారు.ఈ ఆపరేషన్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్పందించారు.ప్రస్తుతం మావోయిస్టు సంస్థ నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా నైతికంగా దెబ్బతింది. కేవలం అబూజ్‌మడ్ అడవుల్లోని కొన్ని ప్రాంతాలకే వారి ఉనికి పరిమితమైంది. నిఘా ఆధారిత ఆపరేషన్ల విజయానికి ఇది నిదర్శనం అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పించుకున్న మావోయిస్టులు పొరుగు జిల్లాల్లోకి ప్రవేశించకుండా అదనపు బలగాలను మోహరించి, అడవులను జల్లెడ పడుతున్నామని ఆయన తెలిపారు.

# పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన గౌరవ ముఖ్యమంత్రి పర్యటన:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,

**నమస్తే హైదరాబాద్ :** గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలోని పీసీ పల్లి మండలంలోని గుంటూరులింగన్నపాలెం గ్రామంలో మధ్య, చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమల (%మీావీజు% ) పార్కు ప్రారంభోత్సవానికి విచ్చేశారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గౌరవ ముఖ్యమంత్రి , ని మర్యాదపూర్వకంగా కలిశారు. తదనంతరం, ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించి, ఏర్పాటు చేసిన సభావేదికలో ముఖ్యమంత్రి , పాల్గొన్నారు. అనంతరం విజయవంతంగా పర్యటనను ముగించి బయలుదేరారు. పర్యటనకు ముందు, హెలిప్యాడ్, వి.ఐ.పి. రూట్, సభా వేదిక మరియు పార్కింగ్ ప్రాంతాలను జిల్లా ఎస్పీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. వేదిక, హెలిప్యాడ్ మరియు ప్రధాన మార్గాలపై సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గౌరవ ముఖ్యమంత్రి , పర్యటనను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. బందోబస్తు విజయవంతంగా పూర్తి చేసినందుకు సభావేదిక, రూట్ మరియు ట్రాఫిక్ బాధ్యతలు నిర్వహించిన అధికారులు, బందోబస్తు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# సినిమా



## అమ్మాయిలు ఈ మూవీని మిస్ అవ్వొద్దు.

గత వారం ఓటీటీలోకి పలు కొత్త సినిమాలు, ఆసక్తి కర వెబ్ సిరీస్‌లు వచ్చాయి. తెలుగుతో పాటు వివిధ భాషలకు చెందిన డబ్బింగ్ సినిమాలు, సిరీస్ లు కూడా స్ట్రీమింగ్ అవుతున్నాయి. అయితే ఇందులో ఒక సినిమా మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. థియేటర్లలో రిలీజ్ కు ముందు ఎన్నో వివాదాలు ఎదుర్కొన్న ఈ కాంట్రవర్సీ మూవీ ఇప్పుడు ఓటీటీ టాప్ ట్రెండింగ్ లో దూసుకెళుతోంది. పలువురు సినీ ప్రముఖులు సైతం ఈ సినిమాను చూసి ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా అక్కినేని కోడలు, నాగ చైతన్య సతీమణి శోభిత ఈ కాంట్రవర్సీ మూవీని చూసింది. అనంతరం సినిమాపై తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమా నన్ను నవ్వించింది.. ఏడిపించింది.. చాలా రోజుల తర్వాత మంచి సినిమా చూసిన అనుభూతి కలిగించింది. ఈ సినిమాను అందరూ తప్పకుండా చూడాలి. మరీ ముఖ్యంగా అమ్మాయిలు ఈ సినిమాను మిస్ అవ్వొద్దు.. ఇది మనకోసం తీసిన సినిమా.. ఇందుకు వర్ష భరత్, అంజలి శివరామన్?ని అభినందించి తీరాలి’ అని శోభిత తన ఇన్ స్టాలో స్టోరీ పోస్ట్ చేసింది.

ఇంతకీ శోభితను అంతలా ఆకట్టుకున్న సినిమా ఏదనుకుంటున్నారా? స్టార్ డైరెక్టర్లు ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్, అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మించిన ఈ బోల్డ్ అండ్ కాంట్రవర్సీ మూవీ పేరు బ్యాడ్ గర్ల్. వర్ష భరత్ తెరకెక్కించిన ఈ సినిమాలో అంజలి శివరామన్ ప్రధాన పాత్రలో నటించగా, శరణ్య రవిచంద్రన్ మరో కీలక పాత్రలో మెరిసింది. ఈ సినిమాలో బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు ఉన్నాయని, యువతను పెడదోవ పట్టించేలా ఉన్నాయని వివాదాలు చుట్టుముట్టాయి. చివరకు సెన్సార్ బోర్డు కూడా ఈ సినిమాకు బిగ్ షాక్ ఇచ్చింది. సినిమాలోని అభ్యంతరకరమైన సన్నివేశాలకు కట్ చెప్పింది. ఆ తర్వాతే ఈ సినిమా థియేటర్లలో రిలీజైంది. సంప్రదాయ కుటుంబంలో పుట్టిన ఒక అమ్మాయి ఎందుకు బ్యాడ్ గర్ల్ గా మారిపోయిందన్న కథతో ఈ సినిమాను రూపొందించారు.థియేటర్లలో ఓ మోస్తరుగా ఆడిన ది బ్యాడ్ గర్ల్ మూవీ ఇప్పుడు జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది.





## లైట్ తీసుకుంటే..

ప్రతి ఇంట్లో ఆహారం వండటం సాధారణ ప్రక్రియే. అయితే చాలా ఇళ్లలో ఉదయం మిగిలిపోయిన ఆహారాన్ని మళ్లీ వేడి చేసి మధ్యాహ్నం లేదా రాత్రి తినడం జరుగుతుంది. ఇది సమయాన్ని ఆదా చేయడానికో లేదా ఆహారాన్ని వృథా చేయకూడదనే మంచి ఉద్దేశంతోనో చేసినప్పటికీ, ఆరోగ్య నిపుణులు ఈ అలవాటుపైలితీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆహారాన్ని మళ్లీ మళ్లీ వేడి చేయడం వల్ల దాని రుచి మాత్రమే కాదు అందులోని పోషక విలువలు కూడా పూర్తిగా నాశనమవుతాయి. అంతేకాకుండా ఈ విధంగా కొన్ని ఆహారాలు తినడం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.

ఆరోగ్యంపై పదే పదే వేడి చేసే ప్రభావం

అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లోని ఇంటర్నల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ రోహిత్ శర్మ ప్రకారం.. ముఖ్యంగా శీతాకాలంలో ప్రజలు వండిన సాంబార్, సూప్, అన్నం వంటి వాటిని తరచుగా వేడి చేస్తారు. కానీ ఈ పద్ధతి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది:

బ్యాక్టీరియా వృద్ధి: శీతాకాలంలో ఆహారం త్వరగా చల్లబడుతుంది. గది ఉష్ణోగ్రత వద్ద రెండు గంటల కంటే ఎక్కువసేపు ఆహారాన్ని ఉంచితే.. బ్యాక్టీరియా, శిలీంధ్రాల పెరుగుదల ప్రమాదం పెరుగుతుంది.

పోషకాలు నష్టం: ఆహారాన్ని మళ్లీ వేడి చేసినప్పుడు.. దానిలోని ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాల సహజ సమతుల్యత దెబ్బతింటుంది.

ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం: అన్నం, బంగాళాదుంపలు, పుట్టగొడుగులు, చికెన్, గుడ్లు వంటి ఆహారాలలో బాసిల్లస్ సెరియస్ అనే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. ఇది కడుపు నొప్పి, వాంతులు, ఫుడ్ పాయిజనింగ్, విరేచనాలకు కారణమవుతుంది.

విషపూరిత కొవ్వులు విడుదల

ఆహారాన్ని తరచుగా వేడి చేయడం వల్ల నూనె, సుగంధ ద్రవ్యాలలో ఉండే కొవ్వులు ఆక్సీకరణం చెందుతాయి.

ఈ ప్రక్రియ శరీరంలోకి విషపూరిత మూలకాలను విడుదల చేస్తుంది. ఇవి కాలేయాన్ని ప్రభావితం చేయడంతో పాటు శరీరంలో వాపుకు కూడా కారణమవుతాయి.

ఆరోగ్యకరమైన అలవాట్లు ఏమిటంటే?

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి:

తక్కువగా వండండి: ఒకేసారి ఎక్కువగా కాకుండా, మీరు ఒక పూట తినగలిగినంత ఆహారాన్ని మాత్రమే వండడానికి ప్రయత్నించండి.

నిల్వలో జాగ్రత్త: మిగిలిపోయిన ఆహారాన్ని వెంటనే రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి. గది ఉష్ణోగ్రత వద్ద రెండు గంటల కంటే ఎక్కువసేపు ఆహారాన్ని ఉంచడం పూర్తిగా మానుకోండి.

వీరికి వద్దు: ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, రోగులకు ఇచ్చే ఆహారాన్ని మళ్లీ వేడి చేయకుండా ఉండాలి. ఇది వారి రోగనిరోధక శక్తిని మరింత బలహీనపరుస్తుంది. శీతాకాలంలోనే కాకుండా, అన్ని సీజన్లలో ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల మీ మొత్తం కుటుంబాన్ని అనారోగ్యాల నుండి కాపాడుకోవచ్చు.



## తెలుపు వర్సెస్ నల్ల నువ్వులు!

నువ్వులు సహజంగా శరీరానికి వేడిని ఇచ్చే స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందుకే చలికాలంలో వీటిని తీసుకోవడం వలన శరీరం వెచ్చగా ఉండి, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే నలుపు తెలుపు రంగుల్లో లభించే ఈ నువ్వుల గింజల్లో, పోషక విలువలు దృష్ట్యా, చలికాలంలో తెల్ల నువ్వుల కంటే నల్ల నువ్వులే మరింత ప్రయోజనకరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

నల్ల నువ్వులే ఎందుకు ఉత్తమం?

నలుపు, తెలుపు నువ్వుల మధ్య ప్రధాన వ్యత్యాసం వాటిపై ఉండే తొక్క (పొట్టు) లో ఉంటుంది. తెల్ల నువ్వులు పొట్టు తీయబడి ఉంటాయి. నల్ల నువ్వులకు పొట్టు అలాగే ఉంటుంది. ఈ పొట్టు ఉండటం వలన నల్ల నువ్వుల్లో కాల్షియం దాదాపు 60 శాతం అధికంగా ఉంటుంది. చలికాలంలో ఎముకల కీళ్ల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి, కీళ్ల నొప్పులు తగ్గించడానికి ఈ కాల్షియం చాలా అవసరం.

అంతేకాక, పొట్టు కారణంగా నల్ల నువ్వుల్లో ఫైబర్ యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి, చలికాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లు జలుబు వంటి వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తాయి. నల్ల నువ్వుల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్ కాపర్ వంటి పోషకాలు నరాల బలహీనతను తగ్గించడానికి కూడా సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్ రక్తపోటు స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి కూడా తోడ్పడతాయి.

చలికాలంలో మీరు నువ్వుల ద్వారా గరిష్ట ఆరోగ్య ప్రయోజనాలు, శరీరానికి కావాల్సినంత వేడి పొందాలనుకుంటే, నల్ల నువ్వులను నేరుగా లేదా లడ్డూలు చిక్కీలు రూపంలో తీసుకోవడం ఉత్తమం. అయితే, నువ్వులు వేడి చేస్తాయి కాబట్టి, వాటిని తీసుకునే రోజుల్లో నీరు కూడా బాగా తాగడం చాలా ముఖ్యం.

గమనిక: ఈ సమాచారం ఆహార పోషక విలువలు, సాంప్రదాయ ఆరోగ్య సూచనల ఆధారంగా ఇవ్వబడింది. ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఆహార మార్పులకు ముందు వైద్య నిపుణుడిని సంప్రదించాలి.

## ‘వాడికి అంత సీన్ లేదు..

ఐపీఎల్ 2026 మినీ-వేలానికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) తమ రిటెన్షన్ జాబితాపై ఆలోచిస్తున్న తరుణంలో, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ ఒక సంచలన సలహా ఇచ్చారు. స్టార్ ఇండియన్ ఆల్‌రౌండర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులో కొనసాగించాలని ఫించ్ సూచించినప్పటికీ, అతని ప్రస్తుత ధర ?23.75 కోట్లతో కాదు అనే షరతు పెట్టడం గమనార్హం. దీని వెనుక ఉన్న వ్యూహాత్మక ట్విస్ట్ ఏమిటంటే, అయ్యర్‌ను వేలంలోకి పంపి, తక్కువ ధరకు తిరిగి కొనుగోలు చేయాలని ఫించ్ సూచించాడన్నమాట.

ధర తగ్గించుకోండి షారుక్ భయ్యా..

వెంకటేష్ అయ్యర్ కోల్‌కతా జట్టులో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్నాడు (రూ. 23.75 కోట్లు). గత %ఖూా% 2025 సీజన్‌లో అతను 11 మ్యాచ్‌లలో కేవలం 142 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో ఫించ్ మాట్లాడుతూ.. “వెంకటేష్ అయ్యర్ లాంటి ఆటగాడికి రూ. 23.75 కోట్లు చెల్లించడం చాలా ఎక్కువ. ముఖ్యంగా అతని బౌలింగ్‌ను సరిగ్గా ఉపయోగించుకోకుండా కేవలం మిడిల్-ఆర్డర్ బ్యాటర్‌గా అతన్ని వాడుతున్నారు” అంటూ సూచించాడు.

కోల్‌కతా 2024లో టైటిల్ గెలవడంలో అయ్యర్ కీలక పాత్ర పోషించినప్పటికీ, అతని స్థానం స్థిరంగా లేకపోవడం, అతని అధిక ధర జట్టు సమతుల్యతకు సరిపోవడం లేదని ఫించ్ వాదించారు.

కేకేఆర్ ముందున్న వ్యూహం..

అయ్యర్‌ను విడుదల చేయడం ద్వారా కేకేఆర్ పర్స్‌లో పెద్ద మొత్తంలో డబ్బు (సుమారు ?23.75 కోట్లు) ఖాళీ అవుతుంది. గత వేలంలో %ఖఖ=% వద్ద కేవలం రూ. 0.05 కోట్లు మాత్రమే మిగిలాయి. వేలంలో అయ్యర్‌ను తిరిగి కొనుగోలు చేయడానికి %ఖఖ=% ప్రయత్నించాలి. అతని ప్రస్తుత టీమ్ రోల్‌కు తగిన మరింత సమర్థనీయమైన ధరకు అయ్యర్‌ను తిరిగి దక్కించుకోవచ్చు.

కాగా, కేకేఆర్ తమ నిధుల కొరతను అధిగమించి, జట్టులోని ఇతర లోటుపాట్లను సరిదిద్దుకోవడానికి ఈ అదనపు పర్స్‌ను ఉపయోగించవచ్చని ఫించ్ సూచించారు. రింకూ సింగ్ (రూ.13 కోట్లు) కేకేఆర్‌లో అయ్యర్ తర్వాత రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు.



## తొలి టెస్ట్ పిచ్ తయారీపై గంభీర్, గిల్ ఫైర్.. ఎందుకంటే?

ఐసీసీ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టెస్ట్ జరగనుంది. ఈ కీలక మ్యాచ్‌కి ముందు పిచ్ తయారీపై భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ సహా కొందరు ఆటగాళ్లు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు నివేదికలు వెలువడుతున్నాయి. ఈ మేరకు ఈడెన్ గార్డెన్స్ పిచ్ క్యురేటర్‌ల వద్ద తమ ఆందోళనను వ్యక్తం చేసినట్లు సమాచారం.

పిచ్‌పై అసంతృప్తికి కారణమేంటి?

భారత జట్టు స్వదేశంలో ఆడే టెస్ట్ మ్యాచ్‌లకు ప్రధాన బలం స్పిన్ బౌలింగ్. అశ్విన్, జడేజా వంటి ప్రపంచ స్థాయి స్పిన్నర్లు టర్నింగ్ పిచ్‌లపై అద్భుతంగా రాణించి, ప్రత్యర్థులను తక్కువ స్కోర్‌లకే కట్టడి చేస్తారు. అయితే, ప్రస్తుతం ఈడెన్ గార్డెన్స్ వద్ద సిద్ధం చేస్తున్న పిచ్ స్పిన్‌కు అనుకూలంగా లేకుండా, ఎక్కువగా పేస్‌కు లేదా ఫ్లాట్‌గా ఉండే అవకాశం ఉందని జట్టు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

కీలక డిమాండ్..

గంభీర్, గిల్, ఇతర ఆటగాళ్లు పిచ్ మరింత స్పిన్‌కు అనుకూలంగా ఉండాలని కోరుతున్నారు. భారత్‌కు ‘హోమ్ అడ్వాంటేజ్’ లభించాలంటే పిచ్ స్పిన్నర్లకు అనుకూలించాల్సిన అవసరం ఉందని వారు నొక్కి చెప్పారు. ఎందుకు ఆందోళన చెందుతున్నారు?

దక్షిణాఫ్రికా జట్టు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలింగ్ దాడిని కలిగి ఉంది. కగిసో రబాడ, ఎన్రిక్ నోర్ట్జే వంటి పేసర్లు సీమ్, స్వింగ్ ఉన్న పిచ్‌లపై విధ్వంసం సృష్టించగలరు. పిచ్ వేగంగా ఉండి, స్పిన్ ప్రభావం తగ్గితే, అది భారత జట్టు ప్రధాన బలం (స్పిన్నర్లు) కోల్పోవడానికి దారితీస్తుంది. పిచ్ నుంచి పేసర్‌లకు ఎక్కువ సహకారం లభిస్తే, అది స్వదేశంలో భారత్‌కు బదులుగా దక్షిణాఫ్రికా పేసర్లకే లాభం చేకూర్చే అవకాశం ఉంది.

ఈ కారణంగానే, భారత జట్టు మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు ముఖ్యంగా గంభీర్ పిచ్ తయారీ విధానంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఈడెన్ గార్డెన్స్ పిచ్ క్యురేటర్‌లు చివరి నిమిషంలో భారత జట్టు డిమాండ్‌ల మేరకు మార్పులు చేస్తారో లేదో చూడాలి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..